Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

P.V.Narayana ☎: (S) 0891-2515158 74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 109 విశాఖపట్నం, 04 ఫిబ్రవరి 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అక్రమ అరెస్టులను ఖండించిన బీజేపీ మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం ఉదయం 11:00 గంటలకు జీవీఎంసీ ఎదురుగ ఉన్న గాంధీ విగ్రహం వద్ద విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం సిద్ధంగా ఉన్నా కావలసిన స్థలాన్ని అప్పగించని ఏపి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు బీజేపీ విశాఖపట్నం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీయల్ నరసింహరావు మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ కు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.అలాగే ఏపీ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ మాట్లాడుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ పార్లమెంట్ విభాగంలో రైల్వే జోన్ ఆలస్యానికి కారణం ఏపీ రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించక పోవడమే అని స్పష్టం చేసారన్నారు. కనుక రాష్ట్రప్రభుత్వం నకు వ్యతిరేకంగా ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుపాటి పురంధీశ్వరీ సూచన మేరకు శాంతియుతంగా ధర్నా చేస్తుంటే బీజేపీ కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఏపీ భాజపా తీవ్రంగా ఖండిస్తుందని మాధవ్ అన్నారు. ఇలాంటి ఉడత చప్పులకు భాజాపా బెదిరేది లేదని సురేంద్ర మోహన్ పేర్కొన్నారు. ఈ

(మిగతా 2లో)

## ఎమ్మార్వో రమణయ్య హంతకుడ్ని గుర్తించాం: విశాఖ సీపీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎమ్మార్వో రమణయ్య హత్య కేసును చేధించినట్లు కమిషనర్ రవిశంకర్ ప్రకటించారు. శనివారం మధ్యాహ్నం ప్రెస్‌మీట్ నిర్వహించిన ఆయన హత్య చేసిన నిందితుడిని గుర్తించినట్లు.. అతని కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఎమ్మార్వో రమణయ్యను హత్య చేసిన వ్యక్తిని గుర్తించాం. నిందితుడు విమానం ఎక్కి వెళ్లాడు. టికెట్ బుక్ చేసిన ఆధారాలు కూడా ఉన్నాయి. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. పది టీమ్‌లు రంగంలోకి దిగాయి. నిందితుడిపై గతంలో ఏమైనా కేసులు ఉన్నాయా? అనేది పరిశీలిస్తున్నాం.



అన్ని ప్రాంతాల్లో నిందితుడి కోసం గాలిస్తున్నాం. చాలాసార్లు ఎమ్మార్వో ఆఫీస్‌కు నిందితుడు వెళ్లినట్లు తేలింది. నిందితుడు మరింత దూరం పారిపోతాడనే కారణంతోనే కొన్ని వివరాలను చెప్పట్లేదు అని సీపీ రవిశంకర్ వెల్లడించారు.

రాత్రి పది గంటల సమయంలో హత్య జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. హత్యకు ఆర్థిక లావాదేవీలు కారణమని భావిస్తున్నాం. రియల్ ఎస్టేట్, భూవివాదాలే హత్యకు కారణమై ఉండొచ్చు. హత్యకు ప్రత్యక్ష సాక్షులు కూడా ఉన్నారు. తనతో మాట్లాడడానికి వచ్చిన వారికి తహాశీల్దార్ సెండాఫ్ చెప్పడానికి వెళ్లగా.. అదే అదనుగా నిందితుడు హత్య చేశాడు అని సీపీ మీడియాకు కేసు వివరాలను వివరించారు.

విశాఖ రూరల్ (చినగదిలి) తహసీల్దార్‌గా సనపల రమణయ్య రెండు రోజుల కిందటి దాకా విధులు నిర్వహించారు. శుక్రవారం రాత్రి సమయంలో

(మిగతా 2లో)

## ఈనెల 5 నుంచి అసెంబ్లీ సమావేశాలు



### ఫిబ్రవరి 6న ఓటాన్ అకౌంట్ బడ్జెట్!

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి ఐదోవ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు కావడంతో పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను మాత్రమే సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే అధికార వైసీపీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు సర్వ అస్త్రాలతో సిద్ధమువుతున్నారు.

ఐదోవ తేదీ ఉదయం 10 గంటలకు ఉభయసభలనుద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగం ఉంటుంది. గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరగనుంది. సమావేశాలు ఎన్ని రోజులు జరపాలనే దానిపై బిఎసిలో నిర్ణయం తీసుకోనున్నారు. సభలో చర్చించాల్సిన అంశాలపై కూడా ఈ భేటీలో నిర్ణయిస్తారు. అయితే ఎన్నికలకు సమయం దగ్గర పడుతూ ఉండటంతో సమావేశాలు మూడు రోజులు మాత్రమే జరపాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పై చర్చ కూడా అవసరం లేదని, ఈనేపథ్యంలోనే ఒకే రోజు బడ్జెట్ ప్రవేశపెట్టడం, అదే రోజు ఆమోదించడం చేసే ఆలోచనలో వైఎస్ జగన్ సర్కార్ ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది.

మొదటి రోజు గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు సమాచారం. ఫిబ్రవరి ఆరోవ తేదీన గవర్నర్ ప్రసంగానికి

(మిగతా 2లో)

## నా ఐదేళ్ల పాలన చూడండి, చంద్రబాబు పాలన చూడండి : సీఎం

దెందులూరులో సిద్ధం సభలో సీఎం జగన్ ప్రసంగిస్తూ... తన పాలన చూసి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీ బిడ్డ జగన్ హయాంలో జరుగుతున్న ఈ 57 నెలల పాలనకు, గతంలో చంద్రబాబు పాలనకు తేడా చూడాలని అన్నారు. ఎవరి పాలనలో ప్రజల ఖాతాల్లోకి ఎక్కువ డబ్బు పడిందో వైసీపీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి అడగాలని సూచించారు.

అక్కచెల్లెమ్మల ఖాతాలో చంద్రబాబు ఒక్క రూపాయి అయినా వేశాడా?చంద్రబాబు మేనిఫెస్టోలో 10 శాతం అయినా హామీలు నెరవేర్చాడా? అని సీఎం జగన్ ప్రశ్నించారు.



"కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు... మీ ఇష్టం వచ్చిన ఏ గ్రామం అయినా తీసుకోండి. ఏ పట్టణం అయినా తీసుకోండి. గతంలో లేని విధంగా

(మిగతా 2లో)

## జోన్ 2 లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయండి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర ప్రజలకు క్రీడా ప్రాంగణాలను అందుబాటులో తీసుకొచ్చేందుకు గానూ ప్రతి జోన్ లో స్టేడియం లను జీవీఎంసీ అభివృద్ధి పరుస్తుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తెలిపారు. శనివారం ఆయన జోన్ 2 ఆరిలోవ వద్ద హెల్త్ సిటి సమీపంలో ఖాళీ స్థలాన్ని జీవిఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా జోన్ 2 , వార్డు 13 లో గల ఆరిలోవ వద్ద హెల్త్ సిటీ సమీపంలో ఇండోర్ స్టేడియంను నిర్మించి ప్రజలకు అందుబాటు లోనికి తీసుకువచ్చేందుకు 2.8 ఎకరాల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రాంతంలో ప్రజల క్రీడా సౌలభ్యం కొరకు ఇండోర్ స్టేడియంను అత్యాధునికంగా నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును ఆదేశించారు. ఈ ప్రతిపాదిత స్థలంలో ఉన్న చెట్లను

(మిగతా 2లో)

## ఏయూ అభివృద్ధి చేసిన విధానం ఆదర్శనీయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని గత నాలుగున్నర సంవత్సరాలుగా ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభివృద్ధి చేసిన విధానం అభిలషనీయమని రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఏయూను సందర్శించి అధికారులతో పాలక మండలి సమావేశ మందిరంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఏయూ సాధించిన అభివృద్ధి స్పష్టంగా దర్శనమిస్తోందని, ఇది ఇతర విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. నాక్ పర్యటన సందర్భంగా 3.74 స్కోర్ సాధించడం రాష్ట్ర ముఖ్యమంత్రికి అత్యంత ఆనందాన్ని కలిగించిందన్నారు. అన్యాక్రాంతమైన కోట్లు విలువచేసే ఏయూ భూములను స్వాధీనం చేసుకోవడం అసాధారణ విషయమని, దీనికి తాను ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డిని అభినందిస్తున్నానన్నారు. ఇది ఏయూ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు అద్దంపడుతుందన్నారు. ఆచార్య ప్రసాద రెడ్డి విజన్‌ని అర్థం చేసుకుంటూ ఇతర అధికారులు పనిచేయాలని సూచించారు. రెండవ పర్యాయం వీసీగా నియమితులు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి ఆచార్య ప్రసాద రెడ్డిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ



ఏయూలో విద్యార్థులకు ఉపయుక్తంగా మైదానాలను అభివృద్ధి చేసామని, వందకు పైగా చారిత్రక భవనాలను పునరుజ్జీవనం చేయడం, వర్సిటీలో అకడమిక్ అట్మాస్ఫియర్‌ను పెంపొందించడంలో చేసిన వివిధ కార్యక్రమాలను తెలయజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని నిలుపుకుంటూ, వాటిని కొనసాగిస్తామన్నారు. దీనికి ఉన్నత విద్యమండలి అందిస్తున్న సహకారం నిరుపమానమన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలు ఏడాది పొడవునా నిర్వహిస్తామని, దీనిలో లక్ష మంది పూర్వ విద్యార్థులను భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత,

(మిగతా 2లో)



# సిసి రోడ్ల,కల్వర్టు నిర్మాణ శిలాఫలకాల ఆవిష్కరణ

## వారం రోజుల్లో అందుబాటులోకి రైల్వే ఫ్లై ఓవర్



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.3.50 కోట్లతో నిర్మాణం చేసిన కల్వర్టు,సిసి రోడ్ల శిలాఫలకాలను ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు(కన్నబాబు) శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా దాదాపు ఈ 5 ఏళ్ల పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేశామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో తాను పర్యటించినట్లు ప్రజలు తమ వార్డుల్లో సమస్యలను దృష్టికి తీసుకువచ్చారని, ఆ సమస్యల పరిష్కార మార్గమే ధ్యేయంగా నేడు పలు సిసి రోడ్ల,కల్వర్టు,కమ్యూనిటీ భవన నిర్మాణ శిలాఫలకాలను ఆవిష్కరించానన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ యలమంచిలి మున్సిపాలిటీలో ప్రతీ సచివాలయంలోను దాదాపు 5 ఏళ్ల పాలనలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అదే విధంగా యలమంచిలి ప్రజల ప్రధాన రవాణా సమస్యగా ఉన్న రైల్వే ఫ్లై ఓవర్ పూర్తి కావచ్చిందని, మరో వారం రోజుల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసీబీ చైర్మన్ యు. సుకుమార్ వర్మ, మున్సిపల్ కమిషనర్ కె.ఎస్.కొండలరావు, డి ఈ ఈ కె.వీరయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు అరేపు ఈశ్వర త్రినాథ్ గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు,కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, కిరణ్,మరినీశ్వరావు, కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి, వైసీపీ నాయకులు పిల్లా త్రినాధ్ (డాక్టర్),ఉప్పలూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ కే అద్వానికి భారతరత్న, మోదీ కొట్టిన దెబ్బకు కాంగ్రెస్ కోమాలోకి వెళ్లింది



భారత మాజీ ఉప ప్రధాని, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, బీజేపీ భీష్ముడు లాల్ కృష్ణ అద్వానీ (ఎల్కే అద్వానీ)కి భారతరత్న అవార్డు లభించింది. దీని తర్వాత ఎల్కే అద్వానీపై ప్రశంసల వర్షం కురుస్తోంది.

కర్ణాటక మాజీ సీఎం, జేడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ ఎల్ కే అద్వానీకి భారతరత్న అవార్డును స్వాగతిస్తున్నామని అన్నారు.

బీజేపీ సీనియర్ నాయకుడు, బీజేపీ భీష్ముడు ఎల్ కే అద్వానికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నతో సత్కరించడం చాలా సంతోషంగా ఉందని, ఆయనకు మా అభినందనలు తెలుపుతున్నామని మాజీ సీఎం హెచ్ డీ కుమారస్వామి అన్నారు. మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ దేశ అత్యున్నత గౌరవానికి అర్హుడైన ఎల్ కే అద్వాని సేవలను గుర్తించి భారతరత్న అవార్డును ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు.

విధేయత, నిబద్ధత, స్నేహపూర్వకత, కృషి, పట్టుదలతో దేశ ఉప ప్రధాని అయిన ఎల్ కే అద్వానీ భారత రాజకీయాల్లో అందరికీ స్ఫూర్తిదాయకం అని, ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని మాజీ సీఎం హెచ్ డీ కుమారస్వామి ట్వీట్ చేశారు. కర్ణాటక మాజీ సీఎం, బీజేపీ ఎంపీ డీవీ సదానంద గౌడ కూడా లాల్‌కృష్ణ అద్వానీకి భారతరత్న ఇవ్వడం అభినందనీయమని, రామమందిరం కట్టినప్పుడు అద్వానీకి భారతరత్న ఇవ్వాలనే ఆలోచన ప్రధాని మోదీకి ముందు నుంచి ఉందని అన్నారు

అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ముందు ఎల్ కే అద్వానికి భారతరత్న పురస్కారం అందిస్తే లేనిపోని చర్చలకు దారితీసే అవకాశం ఉందని, అందుకే మోదీ అన్ని రకాలుగా ఆలోచించి రామమందిరం ప్రారంభం తరువాత భారతరత్నం అవార్డు ప్రకటించారని మాజీ సీఎం డీవీ సదానందగౌడ అభిప్రాయం వ్యక్తం చేశారు.

పంచాంగం

ఆదివారం 04-02-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
పుష్య మాసం

తిథి : బ. నవమి ప. 12.45
నక్షత్రం : అనూరాధ తె. 03.49
వర్జ్యం : ఉ. 07.14 ల 08.52

# తాశిల్దార్ హత్యను ఖండించిన రెవెన్యూ ఉద్యోగులు

## కలెక్టరేట్ వద్ద నిరసన

**విజయనగరం:** బొండపల్లి తాశిల్దార్ శనపల రమణయ్య హత్యను రెవెన్యూ ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. విశాఖపట్నం రూరల్ తాశిల్దార్‌గా పనిచేసిన రమణయ్య, ఎన్నికల బదిలీల్లో భాగంగా శుక్రవారమే జిల్లాలో బొండపల్లి మండలం తాశిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. విధులు ముగించుకొని ఇంటికి వెళ్లిన ఆయన కొమ్మాదిలో హతమయ్యారు. ఈ హత్యకు వ్యతిరేకంగా కలెక్టరేట్ పోర్టికోవద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఉద్యోగులపై దాడులను అరికట్టాలని, వారు స్వేచ్ఛగా పనిచేసేందుకు తగిన వాతావరణాన్ని కల్పించాలని, ఈ హత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భద్రతకోసం తగిన చట్టాలను రూపొందించాలని కోరారు. ముందుగా రమణయ్య మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌డి అనిత, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.సూర్య, ఇతర నాయకులు, డివిజన్ నాయకులు, కలెక్టరేట్ యూనిట్ నాయకులు, సర్వేశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## అక్రమ అరెస్టులను ఖండించిన బీజేపీ మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్

కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు మేడపాటి రవీంద్రరెడ్డి,రాష్ట్ర నాయకులు సుహాసినీ ఆనంద్ ,బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిలీప్ నాయుడు,వంశీ,నాగరాజు,రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో రమణయ్య హంతకుడ్ని గుర్తించాం: విశాఖ సీపీ

కొమ్మాదిలోని చరణ్ క్యాస్టల్ అపార్ట్‌మెంట్‌లో రమణయ్య ఇంటికి ఓ వ్యక్తి వచ్చాడు. వచ్చిరాగానే రమణయ్యతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం, తన వెంట తెచ్చుకున్న ఐరన్ రాడ్‌తో రమణయ్యపై దాడి చేశాడు. దీంతో, తలకు తీవ్ర గాయాలు కావడంతో కుప్పకూలారు. అది చూసి నిందితుడిని పట్టుకునేందుకు అపార్ట్‌మెంట్‌వాసులు ప్రయత్నించినా లాభం లేకపోయింది. రమణయ్యను వెంటనే స్థానికంగా ఉన్న అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆయన మృతిచెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. తొలుత నలుగురిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు.

## ఈనెల 5 నుంచి అసెంబ్లీ సమావేశాలు

ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. అదే రోజు లేదా ఏడోవ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టేలా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిసింది. అయితే, ఖచ్చితంగా ఎన్ని రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగేది బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. అసెంబ్లీ సమావేశాల కోసం తెలుగుదేశం పార్టీ సిద్ధం అవుతుంది.

**టీడీపీ శాసనసభాపక్ష సమావేశం**

అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి ఐదో తేదీ సోమవారం నుంచి ప్రారంభం కానుండటంతో ఆదివారం తెలుగుదేశం శాసనసభా పక్షం సమావేశం కావాలని భావిస్తోంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే పార్టీ శాసనసభా పక్ష సమావేశానికి ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అసెంబ్లీలో లెవనెత్తాల్సిన అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు. ఇప్పటికే వైసీపీ నుంచి తెలుగుదేశం, అటు నుంచి ఈ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలు విషయంలో అనర్హత వేటు వేసే అంశం కీలక దశకు చేరుకుంది.

ఈ క్రమంలోనే ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు స్పీకర్ ని వ్యక్తిగతంగా కలిసి వివరణ కూడా ఇచ్చారు. అటు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదం చర్చనీయాంశంగా మారింది. రాజకీయ కారణాలతోనే స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుగుదేశం పార్టీ ఆరోపిస్తుంది. స్పీకర్ తీరును సభలో ప్రస్తావించాలని ఇప్పటికే పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. ప్రజా సమస్యలు, ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదని అంశాల్ని సభలో ప్రస్తావించాలని టీడీపీ నిర్ణయించింది..ఇక, రాజ్యసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థి ని బరిలోకి దింపడంపైనా ఎల్పీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ ఎన్నికలకు ముందు జరుగుతున్న సమావేశాలు కావడంతో అసెంబ్లీ సమావేశాలకు ప్రాధాన్యత ఏర్పడింది.

## నా ఐదేళ్ల పాలన చూడండి, చంద్రబాబు పాలన చూడండి : సీఎం

ఇవాళ ఒక గ్రామ సచివాలయం కనిపిస్తుంది, ఒక వార్డు సచివాలయం కనిపిస్తుంది. ఈ వ్యవస్థ ఎవరు తీసుకొచ్చారు అంటే... మీ జగన్, మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.

1వ తేదీ ఉదయాన్నే మన ఇంటికి వచ్చి, చిక్కటి చిరునవ్వులతో తలుపుతట్టి... ప్రతి అవ్వ, తాతకు ఒక మంచి మనవడిలా... ఒక మంచి మనవరాలిలా... ప్రతి వితంతువుకు, ప్రతి దివ్యాంగుడికి... ఇలా 66 లక్షల కుటుంబాలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి చేతుల్లో వాలంటీర్లు రూ.3 వేల పెన్షన్ పెడుతున్నప్పుడు గుర్తుకువచ్చేది ఎవరు... మీ జగన్, మన వైస్సార్సీపీ.

నాడు జన్మభూమి కమిటీలు లంచాలు, వివక్షకు మారుపేరులా నిలిచాయి. అలాంటి రోజుల నుంచి, ఇవాళ గ్రామాల్లో ఎక్కడా కూడా లంచాలు లేకుండా, ఎక్కడా వివక్ష లేకుండా... సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ఎవరు తెచ్చారు అంటే... మీ జగన్, మన వైఎస్సార్సీపీ. డీబీటీ ద్వారా బటన్ నొక్కి ఎలాంటి లంచాలు లేకుండా నేరుగా మా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి డబ్బులు పంపుతోంది ఎవరు అంటే... మీ జగన్, మన వైస్సార్సీపీ.

ఇవాళ ప్రభుత్వాసుపత్రులు, స్కూళ్లను నాడు-నేడు కింద అభివృద్ధి చేసింది ఎవరు అంటే... మీ జగన్, మన వైఎస్సార్సీపీ. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాకే స్కూళ్లు, ఆసుపత్రుల రూపురేఖలు మారాయి. ఇవాళ స్కూళ్లలో ఇంగ్లీషు మీడియం వచ్చిందీ అంటే, ఇవాళ చిన్నారుల చేతుల్లో ట్యాబ్ లు కనిపిస్తున్నాయంటే, ఆ స్కూళ్లలో డిజిటల్ క్లాస్ రూంలు కనిపిస్తున్నాయంటే గుర్తుకువచ్చేది... మీ జగన్, మన వైఎస్సార్సీపీ.

రాష్ట్రంలో రైతన్నల చేయిపట్టుకుని నడిపించే ఆర్బీకేలు తీసుకువచ్చింది, రైతన్నకు రైతు భరోసా సొమ్ము అందిస్తున్నది ఎవరు అంటే... మీ జగన్... ఎప్పటి నుంచి ఈ సంక్షేమం జరుగుతున్నదీ అంటే... మన వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చినప్పటినుంచే.

పేదలకు, రైతన్నలకు మంచి చేస్తూ... అసైన్డ్ భూముల మీదా, 22ఏ భూముల మీదా ఏకంగా 35 లక్షల ఎకరాల మీద శాశ్వత భూహక్కులు ఇచ్చింది ఎవరూ అంటే... మీ జగన్... జరిగింది ఎప్పుడూ అంటే... వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే.

నా ఎస్సీలు, నా మైనారిటీలు, నా బీసీలు అంటూ ఈ 57 నెలల పాలనలో రూ.2.55 లక్షల కోట్లను అందించి త్రికరణ శుద్ధిగా ప్రేమ, ఆప్యాయత, అభిమానం చూపింది ఎవరూ అంటే... మీ జగన్!.. ఈ మంచి జరిగింది ఎప్పుడూ అంటే... మన వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే.

చట్టం చేసి మరీ ఈ వర్గాలకు నామినేటెడ్ పోస్టులు ఇచ్చింది ఎవరూ అంటే... ఈ జగన్... జరిగింది ఎప్పుడూ అంటే... మన వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే. క్యాబినెట్ లో 68 శాతం మంత్రి పదవులు నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు అని పిలుచుకునే నా అక్కచెల్లెమ్మలు, నా అన్నదమ్ములకు దక్కింది ఎప్పుడూ అంటే... మీ బిడ్డ పాలనలో, మన వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాకే" అంటూ సీఎం జగన్ తన ఐదేళ్ల పాలనను వివరించారు.

## జోన్ 2 లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయండి

ఆటంకపరచకుండా, రక్షణ గోడను ఏర్పాటు చేస్తూ స్టేడియంలో క్రీడలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు, మౌలిక సదుపాయాలు ఉండేటట్లు ప్రణాళిక సిద్ధం చేసి నివేదికను సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు.

అనంతరం హెల్త్ సిటీ రోడ్లను పరిశీలించి రోడ్లకు ఇరువైపులా పచ్చదనాన్ని పెంపొందించేందుకు కావలసిన ఏర్పాట్లు చేపట్టాలని శాంసన్ రాజు కు సూచిస్తూ, ఈ హెల్త్ సిటీ ప్రాంతంలో నిత్యం పరిశుభ్రతా పనులు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ కిషోర్‌ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం వార్డు 12 లో శ్రీకాంత్ నగర్ లేఔట్ సమీపంలో ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఆ ప్రదేశంలో పార్కు నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేయాలని శాంసన్ రాజును ఆదేశించారు. వార్డు 12 లో పెదగదిలి నుండి తోటగురువు వెళ్లే మార్గములో 60 అడుగుల రోడ్డు విస్తరణ, కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రెండవ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఇఇ శాంతి రాజు, ఏసీపి శాస్త్రి, ఏ ఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ అభివృద్ధి చేసిన విధానం ఆదర్శనీయం

రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య హేమచంద్ర రెడ్డిని ఏయూ తరపున సత్కరించారు.

# 4వ రోజు పాదయాత్ర చేస్తున్న జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ పంచకర్ల సందీప్ 31-02-2024 న భీమిలి నియోజకవర్గం తగరపువలసలో పాదయాత్ర మొదలుపెట్టి 1,2,3 వార్డులు పూర్తి చేసుకుని నాలుగో రోజుకి చేరుకుని వార్డులో కాపులప్పాడ,సోమన్నపాలెం, పరదేశి పాలెం ,కల్లివానిపాలెం నేర్లవలస గ్రామాలలో పాదయాత్ర చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా పంచకర్ల సందీప్ మాట్లాడుతూ మా మా ప్రభుత్వంలో గ్యాస్ ధరలు కరెంట్ బిల్లులు ఇతర సరుకులు పై భారీగా పెరిగిన రేట్లు తగ్గిస్తానని అలాగే స్కూల్ కి వెళ్లిన ప్రతి చిన్నారులకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అందజేస్తామని పంచకర్ల సందీప్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో భాగంగా జన సైనికులు కార్యకర్తలు వీర మహిళలు భారీగా పాల్గొన్నారు.



విశాఖ సమాచారమ్

ఆదివారం 04-02-2024

## మతాల చరిత్ర

ఓమియడ్ ఖలీఫా ఆధిపత్యంలో అరబ్ ముస్లింలు స్పెయిన్ దేశాన్ని జయించారు. ముస్లింలు క్రైస్తవులను మతం మార్చటానికి అనేక క్రూర అత్యాచారాలు వాళ్లమీద జరిపారు. అప్పుడు రాజమార్గాల్లో, సందుల్లో, గొందుల్లో కూడ ముస్లింలు క్రైస్తవ రక్తాన్ని పారించారు.

15వ శతాబ్దంలో పోప్, ఫ్రాన్స్ వంటి క్రైస్తవదేశాల సహాయంతో స్పెయిన్ దేశీయులు ముస్లింల రాజ్యాధిపత్యాన్ని తొలగించుకున్నారు.

ముస్లింల ద్వారా మతం మార్చబడిన అసంఖ్యాక క్రైస్తవులకు బాప్తిజం ఇయ్యటానికి ఫాదరీలు అందుబాటులో ఉండే కేంద్రాలు అనేకం తెరవబడ్డాయి. అక్కడక్కడ ముస్లింలు సాయుధ పోరాటానికి దిగటం చూసి స్పెయిన్ క్రైస్తవులు మరింత రెచ్చిపోయారు. స్పెయిన్ క్రైస్తవ రాజ్యాధిపత్యం, క్రైస్తవ ధార్మిక అధిపత్యం, క్రైస్తవ ప్రజలు ముగ్గురు తమ దేశంలో ముస్లిం అన్నవాడు గాని, మసీదు అన్నదిగాని లేకుండా చేస్తామని బహిరంగంగా ప్రతిజ్ఞయే చేసారు.

స్వతంత్ర స్పెయిన్ ప్రభుత్వం ఒక గడువు నిర్ణయించి ఆ గడువు లోపల "దేశంలో ఉన్న ముస్లింలందరు స్వయం ప్రేరణతో క్రైస్తవ మతం లోకన్నా మారిపోవాలి లేక కుటుంబాలతో సహా శాశ్వతంగా ఈ దేశం వదిలి పెట్టి వెళ్లాలి, ఈ గడువు లోపు అలా చేయని ముస్లింల తలలు నరికి వేయబడతాయని" అధికారికంగా ప్రకటించింది. గడువు పూర్తియైన వెంటనే స్పానిష్ క్రైస్తవులు తమదేశంలో ఇంకా మిగిలివున్న స్త్రీ, పురుష, ఆబాల, వృద్ధ ముస్లింల తలలు నిర్దాక్షిణ్యంగా నరికివేశారు. స్పెయిన్ ముస్లిం విహీనమై స్పెయిన్గా వుండిపోయింది.

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత స్వతంత్ర్యం పొందిన మరోదేశం పోలెండ్.

పోలిష్ ప్రభుత్వం రష్యన్ ద్వారా 1619 లో తమదేశంలోని వార్సా లో నిర్మించబడిన కథీడ్రల్ ని అఫీషియల్ గా రెడియోలో అనౌన్స్ చేసి Demolish చేసింది. ఆ స్థలంలో తమ రోమన్ క్యాథలిక్ చర్చిని నిర్మించుకుంది.

పెలోరియా, సర్బియా, యూనాన్ (గ్రీక్) మొదలైన క్రైస్తవ దేశాలన్నింటిలో ముస్లింలకు ఇదే గతి పట్టింది. ఆ దేశాల ప్రజలు ముస్లిం రాజకీయ , ధార్మిక ఆధిపత్యాలను సర్వనాశనం చేసి తమ దేశాల్లో ముస్లిల పేరుకూడా లేకుండా చేసుకున్నారు.

భారత్ లో మొగలాయిల కాలంలో 33 వేల దేవాలయాలు పడగొట్టబడ్డాయి. వాటిలో 3 వేల దేవాలయాల పైన మసీదులు నిర్మించారని చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. వారు ఈ మసీదులని మత ప్రార్థనా కేంద్రాలుగా కాక , హిందుత్వం పైన తమ dominance తెలుపుకునే విధంగా నిర్మించారన్నది గమనార్హం.

స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన ప్రభుత్వాలు ఈ historical baggage ని clear చేయకపోగా, ముస్లిం ఓట్ బ్యాంక్ రాజకీయాలకు వాటిని ముడిపెట్టి హిందుత్వాన్ని బలహీనపరచే ప్రయత్నం చేశాయి.

అటువంటి సమయంలో రాస్వసం,విహెచ్ పి , సాధుసంతులు ప్రజాస్వామ్య పద్ధతిలో రామజన్మభూమి ఉద్యమాన్ని కొనసాగించారు. బిజేపి మందిర నిర్మాణానికి తన మద్దతును తెలిపి ముందుకొచ్చింది.

తద్వారా ఉదయించిన నవ చైతన్యానికి, ఉరకలెత్తిన ఉత్సాహానికి యావత్ భారతావని కేంద్రబిందువై నిలచింది. లక్షలాది మంది యొక్క రామభక్తి చైతన్య ప్రవాహ ధాటికి కళంకిత కట్టడం కుప్పకూలింది.

రామ జన్మభూమి ఉద్యమం ఆ విధంగా సామాజిక చైతన్యము, రాజకీయ పక్షాల సమర్థన, న్యాయస్థానాల మజిలీలను దాటి నేడు భవ్య రామ మందిరంగా నిర్మితమయ్యింది. ఎక్కడా దాడులు, కల్లోలాలు, అమాయక ప్రజల ప్రాణాలు బలిగొనకుండా భగవాన్ బాల రాముడు యావత్ హిందూ సమాజాన్ని తనవైపు ఆకర్షించి భవ్యమందిరంలో కొలువై నిలిచాడు.

ఇది కేవలం ధార్మిక పునాదులపై నిర్మితమైన హిందూ సమాజం వల్ల మాత్రమే సాధ్యపడింది. పాశ్చాత్య సమాజాల్లో జరిగిన రక్తపాతాలు, మారణహోమాలు లేకుండా అత్యంత సహనంతో హిందుత్వాన్ని పునరుజ్జీవింప చేసుకున్న తీరు అత్యంత శ్లాఘనీయం.

# 50వ వార్డులో పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగర అభివృద్ధి తో పాటు ప్రజలకు మౌలిక వసతులు కల్పనే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె ఐదవ జోన్ 50వ వార్డు పరిధిలో సుమారు 1.94 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు, వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి శంకుస్థాపనలు చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధే లక్ష్యంగా జగనన్న పాలన ఉందని అభివృద్ధి, సంక్షేమం సమదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు వైయస్సార్ ప్రభుత్వం చేస్తుందన్నారు నగర ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించేందుకు, సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, 50వ వార్డు పరిధిలో సుమారు 1.94 కోట్ల రూపాయలు వెచ్చించి మురళి నగర్, వంశీ నగర్ పరిసర ప్రాంతాలలో వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు అదనపు గదులు, మౌలిక వసతులు కల్పనకు, అదనపు సామాజిక భవనం నిర్మాణానికి తారు రోడ్లు, సిసి రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అభివృద్ధే లక్ష్యంగా గత 5 సంవత్సరాల లో విశాఖ నగరాన్ని వైయస్సార్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని ఆమె పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న స్వతంత్ర అభ్యర్థి నాగోతి నాగమణి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం ఆనందపురం భీమునిపట్నం మండల ప్రాంతాల్లో నిడిగట్టు, అగ్రహారం, నెళ్లవల్సా మరియు గోళ్ళలపలెం లో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు అందులో ప్రతీ ఇంటికీ మంచినీటి సౌకర్యం అలాగే పేదవారికి గృహం, డ్రైనేజ్ ప్రాబ్లమ్స్ నిరుదోగం సమస్యలను తను గలిచినట్లైతే మరి ముఖ్యం గా తనను గెలిపించిన వెంటనే ప్రతి గవర్నమెంట్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు

# అనకాపల్లి అభివృద్ధి పనులను పరిశీలించిన కమీషనర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జివిఎంసి పరిధిలోగల అనకాపల్లి జోన్ నందు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని జివిఎంసి కమీషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం అయన జివిఎంసి అదనపు కమీషనర్ కె.ఎస్.విశ్వనాధన్ తో కలసి అనకాపల్లిలో జరుగుచున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ పరిశీలనలో ముందుగా కమీషనర్, అదనపు కమీషనర్ సుంకరమెట్ట 'వై' జంక్షన్ నుండి శారదా బ్రిడ్జి వరకు జరుగు రోడ్డు విస్తరణ, సెంటర్ మీడియన్, కొత్తగా విద్యుత్ స్తంబాలు ఏర్పాటు, శారదా బ్రిడ్జి సమీపంలో శాంతి పార్క్ అభివృద్ధి పనులు, నెహ్రూ చౌక్ నుండి గుండాల జంక్షన్ వరకు సెంటర్ మీడియన్ పనులు, గుండాల జంక్షన్ వద్ద ఆధునీకరిస్తున్న మీటింగ్ హాల్ పనులను పరిశీలించారు. అనంతరం అనకాపల్లి జోనల్ కార్యాలయం లో అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ సుంకరమెట్ట 'వై' జంక్షన్ వద్ద తారు రోడ్డు, నెహ్రూ చౌక్ నుండి గుండాల జంక్షన్ వరకు తారు రోడ్డు పనులను, ఎన్.టి.ఆర్. స్టేడియం నందు జరుగుచున్న పనులను, రింగ్ రోడ్డు వద్ద పనులను, గుండాల జంక్షన్ వద్ద మీటింగ్ హాల్, గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ రామ్మోహన్ రావు ను కమీషనర్ ఆదేశించారు. శాంతి పార్కులో జరుగుచున్న అభివృద్ధి పనులను ఫిబ్రవరి 15వ తేదీ నాటికి పూర్తి చేసి పార్కు నిర్వహణ పనుల కొరకు టెండర్ ను పిలవవలసిందిగా అధికారులను ఆదేశించారు. సుంకరమెట్ట నుండి శారదా బ్రిడ్జి, నెహ్రూ చౌక్ నుండి గుండాల జంక్షన్ వరకు సెంటర్ మీడియన్ లలో అందమైన మొక్కలను ఏర్పాటు చేయాలని హార్టికల్చర్ విభాగాదిపతులకు కమీషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్లు కృష్ణారావు, గణపతిరావు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు చిరంజీవి, రాయల్ బాబు, ఎ.సి.పి. ఝాన్సీరాణి, టి.పి.ఒ. జనార్ధన్, హార్టికల్చర్ అధికారులు సురేష్, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



● జిల్లాలో దివ్యాంగుల కోసం మరింత కృషి ● రూ.33 లక్షల సిఎస్ఆర్ నిధులతో 284 మందికి ఉపకరణాలు పంపిణీ ● లబ్ధిదారులకు ఉపకరణాలు అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, ఎం.ఎల్.ఏ అవంతి శ్రీనివాస్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల కోసం జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తుందని గుర్తుచేసారు. అందులో భాగంగానే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ అందించిన రూ.33 లక్షల సిఎస్ఆర్ నిధులతో 284 మంది దివ్యాంగులకు వారి అవసరాలకు తగిన ఉపకరణాలను అందజేయడం జరుగుతుందని వివరించారు.

విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయం మధురవాడలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పారిశ్రామికవేత్తలు, సంస్థలు అందజేస్తున్న సిఎస్ఆర్ నిధులతో జిల్లాలో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. అదేవిధంగా ఐఓసిఎల్ సి.ఎస్.ఆర్ కింద అందించిన రూ.33 లక్షల నిధులతో 284 మంది విభిన్న ప్రతిభా వంతులకు వివిధ ఉపకరణాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఇందులో 66 వీల్ చైర్స్, 45 వాకింగ్ స్టిక్స్, 43 ట్రై సైకిళ్లు, 38 హీరింగ్ ఎయిడ్స్, 26 మోటరైజ్డ్ ట్రై సైకిళ్లు, 19 క్రచెస్, 12 నీ క్యాప్స్, 9 సుగమ్య కేన్, 26 బ్రెయిలీ కిట్లతో పాటు ఇతరత్రా ఉపకరణాలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు జి.వి.ఎం.సి ఆర్థిక సాయంతో నలుగురు దివ్యాంగులకు 4 ల్యాప్ టాప్ లను కూడా అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ వారి అవసరాలకు తగిన ఉపకరణాలను అందిస్తామని, హాజరుకాని వారికి రెండు రోజుల్లో అందజేసే బాధ్యత తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

అలింకో (ఆర్టిఫీషియల్ లిమిటెడ్ మాన్యుఫేక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సహాయ సహకారాలతో దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు సిద్ధం చేయడం జరిగిందని, ఇందుకు వారిని అభినందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో ముందుండే ఐఓసిఎల్ దివ్యాంగుల కోసం ఇంత పెద్ద మొత్తాన్ని వెచ్చించేందుకు ముందుకురావడం సంతోషకరమని, ఇందుకు సహకరించిన యాజమాన్యాన్ని అభినందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ ఏడాదిలో 1300 మందికి పైగా విభిన్న ప్రతిభావంతులకు అనేక సహాయ సహకారాలు అందించామని, ఇది వాటికి అదనం అని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం, అలింకో సంస్థ సహాయ సహకారాలతో ఈ నెల 15 నుండి విభిన్న ప్రతిభావంతుల కోసం క్యాంపులను నిర్వహించ నున్నామని, క్యాంపులలో దివ్యాంగుల అవసరాలను గుర్తించి సుమారు 1000 మందికి పైగా వివిధ పరికరాలను అందించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ప్రతి నెల రూ.3వేల పింఛనును అందిస్తుందని, వారి సంక్షేమం కోసం అనేక రుణాలు, ఉద్యోగకల్పన మంజూరుచేస్తున్న విషయాన్ని కలెక్టర్ వివరించారు. ఇప్పటికే సిఎస్ఆర్ నిధులతో వసతి గృహాలు, పాఠశాలలు, భోజన వసతి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, భవిష్యతులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, అలాగే దివ్యాంగుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి లబ్ధిదారులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నబ్బవరం మండలం మొగిలిపురం గ్రామవాసి గండి జీవన్ కుమార్ అనే దివ్యాంగుడు తనకు ట్రైసైకిలు కావాలని కోరగా, మంజూరు చేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వారి సంక్షేమం కోసం పనిచేస్తుందని చెప్పారు. అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రతి నెల రూ.3వేల పింఛను చొప్పున ఏడాదికి రూ.36వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. అలాగే వారికి అవసరమైన రుణాలను, ఉపకరణాలను అందజేస్తూ వారి సంక్షేమం కోసం తపన పడుతుందని గుర్తుచేసారు. శారీరకంగా దివ్యాంగులే తప్ప మానసికంగా కాదని, వారిలో ఆత్మవిశ్వాసంతో పాటు విభిన్నప్రతిభ దాగి ఉంటుందని, అందుకే వారిని విభిన్న ప్రతిభావంతులని అని అంటారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు జిల్లా యంత్రాంగం కూడా సిఎస్ఆర్ నిధులతో దివ్యాంగుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఇందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా కలెక్టరును అభినందిస్తున్నట్లు తెలిపారు. రూ.33 లక్షల సిఎస్ఆర్ నిధులు మంజూరుచేసి 284 మంది విభిన్న ప్రతిభావంతులకు వివిధ పరికరాలు పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చిన ఐఓసిఎల్ ని, ఉపకరణాలకు సహాయ సహకారాలు అందించిన అలింకో సంస్థకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం తపన పడుతున్నారని, ముఖ్యంగా విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు. పేదల కోసం పింఛన్లు, ఇళ్ల పట్టాలు, గృహ నిర్మాణాలు, ఉచిత వైద్యం, విద్యార్థుల కోసం స్కూల్ యూనిఫారం నుండి నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం వరకు అమలుచేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టరుతో కలిసి లబ్ధిదారులకు ఉపకరణాలను పంపిణీ చేశారు.

**మధ్యాహ్న భోజన పథకం అమలు భేష్:** చంద్రంపాలెం జెడ్.పి.హైస్కూలులో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం భేషుగ్గా ఉందని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, ఎంఎల్ఏ అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు.

విభిన్నప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం అనంతరం చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నం భోజన పథకం తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన అతిథులు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి, సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును జిల్లావ్యాప్తంగా పరిశీలించడం జరుగుతుందని, అందులో భాగంగానే నేడు చంద్రంపాలెంలో అమలుతీరును పరిశీలించా మన్నారు. పాఠశాలలో రోజువారీ మెనూ మేరకే అక్షయపాత్ర విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారని, వంటకాలు సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోనే అతిపెద్ద ఉన్నత పాఠశాల చంద్రంపాలెం జెడ్.పి. హైస్కూల్ అని, ఇందులో 3,700 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వీరందరికి ప్రభుత్వం స్కూలు యూనిఫారాలు, షూష్, పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, నాణ్యమైన విద్య, ఇంగ్లీష్ మీడియం విద్య, డిజిటల్ తరగతులు, నాణ్యమైన భోజనం ఇలా అన్ని వసతులను సమకూరుస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే భోజనం అమలుతీరు పరిశీలనలో భాగంగా నేడు విద్యార్థులకు అందించే భోజనాన్ని రుచి చూసామని, చాలా బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో విభిన్నప్రతిభా వంతుల శాఖ సహాయసంచాలకులు జె.మాధవి,ఐఓసీఎల్ జనరల్ మేనేజర్ జి.వి.సత్య నారాయణ, డివిజనల్ జనరల్ మేనేజర్ పి. శ్రీనివాసన్,డివిజనల్ మేనేజర్ వెంకటేష్ మూర్తి, అలింకో ప్రతినిధి రవిశంకర్, వార్డు కార్పొరేటర్ అప్పారావు, ఇతర ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇవి కంటి క్యాన్సర్ కు ప్రారంభ లక్షణాలు,



ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని ఫిబ్రవరి 4న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ప్రధాన లక్ష్యం క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం మరియు వ్యాధి లక్షణాలను గుర్తించడానికి సమాచారాన్ని అందించడం. ఒక వ్యక్తి తన జీవనశైలిలో మార్పులు చేయడం, రెగ్యులర్ చెకప్‌లు మరియు ఈ వ్యాధి యొక్క ప్రారంభ లక్షణాలను గుర్తించడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిని ఓడించగలరని తెలియజేయడమే.

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం యొక్క ఈ ప్రత్యేక సందర్భంగా, కంటి క్యాన్సర్ యొక్క ప్రారంభ లక్షణాలు మరియు ఈ రకమైన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉన్న వ్యక్తుల గురించి తెలుసుకుందాం.

**కంటి క్యాన్సర్ అంటే ఏమిటి?**

కంటి క్యాన్సర్ అంటే కంటిలో వచ్చే క్యాన్సర్ అని అర్థం. కంటి క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. కానీ వీటిలో మెలనోమా అనేది సాధారణ రకం. కంటి క్యాన్సర్ వివిధ రకాల కణాలను ప్రభావితం చేస్తుంది. కనుగుడ్డు లోపల కనిపించే క్యాన్సర్‌ను ఇంట్రాకోక్యులర్ క్యాన్సర్ అంటారు. పిల్లలలో అత్యంత సాధారణ కంటి క్యాన్సర్‌ను రెటినోబ్లాస్టోమా అంటారు, ఇది రెటీనా కణాలలో ప్రారంభమవుతుంది. కంటి క్యాన్సర్ కంటితో పాటు మొత్తం శరీరానికి వ్యాపిస్తుంది.

ఫోర్టిస్ హాస్పిటల్‌లోని సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రతీక్ వర్ష్నే మాట్లాడుతూ కంటి క్యాన్సర్ నిస్సందేహంగా చాలా అరుదు, అయితే దాని ప్రారంభ రోగ నిర్ధారణ చాలా ముఖ్యమైనది. ఇది జరిగితే, చికిత్స యొక్క ఫలితాలు చాలా వరకు ప్రభావితమవుతాయి. ప్రారంభ లక్షణాలు మరియు సంబంధిత ప్రమాద కారకాలు సరిగ్గా అర్థం చేసుకున్నట్లయితే, ఇది చాలా వరకు కళ్లలో ప్రాణాంతకతను నివారించడంలో సహాయ పడుతుంది.

**కంటి క్యాన్సర్ యొక్క ప్రారంభ లక్షణాలు:**

**కళ్ళలో నొప్పి మరియు అసౌకర్యం అనుభూతి**

కళ్లలో నిరంతర నొప్పి ఉంటే లేదా మీకు అసౌకర్యంగా అనిపించడం ప్రారంభించినట్లయితే, కళ్లపై ఎలాంటి ఒత్తిడి కనిపించినా లేదా కళ్లలో ఏదో పడిపోయినట్లు అనిపించినా, ఈ లక్షణాలను అస్సలు విస్మరించకూడదు. కొన్నిసార్లు ఈ లక్షణాలు కళ్లలో పెరుగుతున్న కణితి వల్ల కూడా సంభవించవచ్చు.

**దృష్టిలో మార్పు**

కంటి క్యాన్సర్ విషయంలో, మొదటి మార్పు దృష్టిలో సంభవిస్తుంది. దీని కారణంగా కొన్నిసార్లు కళ్లు మసకబారడం, ఏదైనా వైకల్యం, కళ్లలో మెరుపు, ఒక కన్ను అకస్మాత్తుగా చూపు కోల్పోవడం వంటి ఫిర్యాదులు ఉండవచ్చు. ఇది కొన్ని ఇతర సమస్యలను సూచిస్తుంది.

**కళ్ల అసాధారణ రూపం**

కళ్ళు సాధారణం కంటే భిన్నంగా కనిపించడం, ఏ రకమైన వాపు వంటివి కణితికి సంకేతం కావచ్చు. అందువల్ల, కళ్ల రంగు మరియు ఆకృతి గురించి జాగ్రత్తగా ఉండండి.

ఎక్కువ సేపు కళ్లు ఎర్రబడడం, అసౌకర్యం లేదా దురద, ఎక్కువ నీరు కారడం వంటివి ఉంటే కంటి క్యాన్సర్‌కు సంకేతంగా పరిగణించండి. ఈ లక్షణాలు కొనసాగితే, వైద్యుడిని సంప్రదించడంలో ఆలస్యం చేయవద్దు.

**ఏ వ్యక్తులు ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు?**

**వయస్సు**

కంటి క్యాన్సర్ ఏ వయస్సులోనైనా సంభవించవచ్చు, అయితే ఇది సాధారణంగా 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో కనిపిస్తుంది. అందువల్ల, వయస్సు పెరిగేకొద్దీ, మీ కళ్ళను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోండి.

**జాతి**

కంటి మెలనోమా వంటి కొన్ని రకాల క్యాన్సర్లు ఫెయిర్-స్కిన్డ్ వ్యక్తులు మరియు కాకేసియన్ జాతి ప్రజలలో ఎక్కువగా కనిపిస్తాయి.

**జన్యుపరమైన కారకాలు**

కంటి క్యాన్సర్ యొక్క కుటుంబ చరిత్ర ఉంటే లేదా రెటినోబ్లాస్టోమా వంటి జన్యుపరమైన కారణం ఉంటే, అప్పుడు ప్రమాదం పెరుగుతుంది. అందువల్ల, కుటుంబ చరిత్ర ఉన్నట్లయితే జన్యు సలహా సిఫార్సు చేయబడింది.

**అతినీలలోహిత కిరణాలు**

సూర్యుని నుండి లేదా చర్మశుద్ధి పడకలు వంటి కృత్రిమ మూలాల నుండి యువి కిరణాలకు దీర్ఘకాలం బహిర్గతం చేయడం వలన కంటి మెలనోమా ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రకాశవంతమైన సూర్యకాంతి నుండి మీ కళ్ళను రక్షించుకోవడానికి, యువి కిరణాలను నిరోధించడంలో సహాయపడే సన్ గ్లాసెస్ ధరించి ఎల్లప్పుడూ ఇంటి నుండి బయటకు వెళ్లండి.

**వృత్తిపరమైన ప్రమాదాలు**

కొన్నిసార్లు కొంతమంది వ్యక్తులు పని చేసే సమయంలో రసాయనాలు లేదా ఆస్బెస్టాస్ లేదా ఫార్మాల్డిహైడ్ వంటి ఇతర పదార్థాలతో ఎక్కువ కాలం సంబంధం కలిగి ఉండవలసి ఉంటుంది మరియు ఇది కంటి క్యాన్సర్‌కు కూడా కారణం కావచ్చు. అందువల్ల, అటువంటి వృత్తులలో పనిచేసే వ్యక్తులు వారి కళ్లను రక్షించుకోవాలని మరియు వాటిని క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని సూచించారు.

**చికిత్స:**

కంటి క్యాన్సర్‌ను నివారించడానికి, వ్యాధిని దాని ప్రారంభ దశల్లో గుర్తించడం చాలా ముఖ్యం. దీని కోసం, మీరు కళ్లలో కనిపించే లేదా అనుభూతి చెందిన ఏవైనా సూక్ష్మ లక్షణాలను విస్మరించకుండా ఉండటం ముఖ్యం. ఏదైనా సమస్య ఉంటే, వీలైనంత త్వరగా వైద్య సలహా తీసుకోండి. ఇది కాకుండా, మీరు మీ ప్రమాద కారకాలను అర్థం చేసుకోవాలి మరియు తదనుగుణంగా మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోవాలి మరియు మీ కళ్ళు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రెగ్యులర్ చెకప్‌లు చేయించుకోవాలి. తద్వారా మీ కంటి చూపును కాపాడేందుకు సకాలంలో చికిత్స చేయవచ్చు.

# గోళ్లు పెంచుకోవడం అంటే ఇష్టమా?



పొడవాటి గోర్లు పెంచుకోవడం అంటే చాలా మందికి ఇష్టం. ముఖ్యంగా అమ్మాయిలకు. అందం పరంగా ఈ ట్రెండ్ మెరుగ్గా ఉండొచ్చు, కానీ పొడవాటి గోళ్లపై శాస్త్రవేత్తలు చేసిన పరిశోధన షాకింగ్ మరియు హెచ్చరికలు కూడా. మనిషి పొడవైన గోర్లు 32 కంటే ఎక్కువ బ్యాక్టీరియా, 28 కంటే ఎక్కువ ఫంగస్ జాతులకు నిలయంగా ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి.

పొడవాటి గోళ్లలో స్టాఫ్ ఆరియస్ అనే బ్యాక్టీరియా కూడా కనుగొనబడిందని పరిశోధకులు అంటున్నారు. ఇది స్కిన్ ఇన్ఫెక్షన్‌కు కారణమయ్యే బ్యాక్టీరియా మరియు యాంటీబయాటిక్స్ ద్వారా ప్రభావితం కాదు. ఈ బ్యాక్టీరియా కేవలం గోరు కింద ఉంటుంది. వస్తువులను తాకడం మరియు ఇన్ఫెక్షన్‌తో సంబంధంలోకి రావడం ద్వారా అవి గోళ్లకు చేరుకుంటాయి.

గోళ్ల కింద ఉండే బ్యాక్టీరియా మరియు ఫంగస్ కంటితో చూడలేవు కాబట్టి ఈ 'తెలియని ప్రమాదం' గురించి మనల్ని మనం అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. అమెరికా శాస్త్రవేత్తలు తమ తాజా పరిశోధ నలో ఈ ప్రమాదం గురించి అప్రమత్తం చేశారు.

గోళ్లలో ఉండే బ్యాక్టీరియా మరియు ఫంగస్ సంక్రమణ ఎలా వ్యాపిస్తుంది, ఏ రకమైన గోర్లు ప్రమాదాన్ని పెంచుతాయి మరియు ఏ లక్షణాల గురించి అప్రమత్తం అవ్వాలి? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోండి.

మనం రోజు మొత్తంలో మన చేతులను చాలా సార్లు తాకుతాము, ముఖం నుండి శరీరంలోని ఇతర భాగాల వరకు, కానీ మీ అందమైన గోళ్ళ క్రింద లక్షలాది సూక్ష్మ జీవులు నివసిస్తాయని మీకు తెలుసా?

గోళ్ల కింద నుంచి శాంపిల్స్ తీసుకుని వాటిని పరిశీలించగా అందులో 32 రకాల బ్యాక్టీరియా, 28 రకాల ఫంగస్ ఉన్నట్లు గుర్తించారు. వీటిలో, 50% నమూనాలలో బ్యాక్టీరియా మాత్రమే ఉంది, 6.3% మాత్రమే ఫంగస్‌ను కలిగి ఉంది మరియు 43.7% బ్యాక్టీరియా మరియు ఫంగస్‌ల మిశ్రమ సమూహాన్ని కలిగి ఉంది.

**కాలి గోళ్లపై పరిశోధన చేశారు**

కాలి గోళ్లపై ఈ అధ్యయనం జరిగినా.. గోళ్ల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకతపై దీని నివేదికలు సర్వత్రా చర్చనీయాంశంగా మారుతున్నాయి. అన్నింటికంటే, మనం తినడానికి, ముక్కు ఊదడానికి లేదా ఎవరినైనా కౌగిలించుకోవడానికి, ప్రతిదానికీ మా చేతులను ఉపయోగిస్తాము. అటువంటి పరిస్థితిలో, గోళ్ల శుభ్రత మన అందానికే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యం.

**ఈ లక్షణాలు సంక్రమణను సూచిస్తాయి**

పరిశోధకులు సాధారణంగా ఈ బ్యాక్టీరియా హాని కలిగించదని చెప్పారు. కానీ దాని తీవ్రమైన ఇన్ఫెక్షన్ వ్యాపిస్తే చాలా సమస్యలు వస్తాయి. గోళ్ల ప్రాంతంలో వాపు, గోళ్లు మందంగా మారడం వంటి లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి.

**పరిశోధకులు ఏమి చెప్పారు?**

గోళ్ల కింద ఉండే బ్యాక్టీరియా, ఫంగస్ సాధారణంగా హానిచేయనివని చెబుతున్నారు. అయితే, కొన్ని సందర్భాల్లో, ఈ సూక్ష్మజీవులు బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో లేదా గోళ్లలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ ఉన్నవారిలో సంక్రమణకు కారణమవుతాయి. ఇన్ఫెక్షన్ యొక్క లక్షణాలు గోర్లు రంగు మారడం, వాపు, నొప్పి మరియు చీము కారడం వంటివి ఉండవచ్చు.

**గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం ఎలా?**

మీ చేతులు మరియు గోళ్లను సబ్బు మరియు నీటితో కనీసం రోజుకు రెండుసార్లు కడగాలి.

గోళ్ల కింద మురికి పేరుకుపోకుండా ఉండేందుకు సాఫ్ట్ బ్రష్ ఉపయోగించండి.

పొడవాటి గోర్లు ఉంచుకోవడం మానుకోండి, ఎందుకంటే వాటిలో ధూళి మరియు క్రిములు సులభంగా పేరుకుపోతాయి.

గోళ్లను కత్తిరించడానికి మరియు గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించడానికి పదునైన సాధనాలను ఉపయోగించండి.

నెయిల్ పెయింట్ వేయడానికి ముందు మరియు తర్వాత మీ గోళ్లను శుభ్రం చేసుకోండి. గోళ్లలో ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా ఏదైనా అసాధారణత కనిపించి నట్లయితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

గోళ్లలో దుమ్ము, బాక్టీరియా నివాసంగా మారకుండా వాటిని చిన్నగా ఉంచుకోవాలి. ఇక్కడ నుండి సంక్రమణ వ్యాప్తి చెందుతుంది.

అదనంగా, గోళ్ల అందాన్ని పెంచడానికి ఉపయోగించే పరికరాలను వాడే ముందు మరియు తర్వాత స్టెరిలైజ్ చేయాలి.

# ఈ కొల్లాజెన్ రిచ్ షాట్ తాగితే.. కీళ్లు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పేగులకు కూడా మంచిది..!



కొల్లాజెన్.. ఇది ఒక రకమైన ప్రోటీన్. కొల్లెజెన్ అనేది మన చర్మం, ఎముకలు, స్నాయువులు, లిగమెంట్స్, ఇతర కనెక్టివ్ టిష్యూలకు బిల్డింగ్ బ్లాక్‌గా పనిచేసే ఒక రకమైన ప్రోటీన్. ఇది మన శరీరంలో అత్యంత సమృద్ధిగా ఉండే ప్రోటీన్. కొల్లాజెన్ మన శరీరంలో వివిధ భాగాల నిర్మాణానికి, బలాన్ని అందించడానికి తోడ్పడుతుంది. కొల్లాజెన్ - రిచ్ షాట్ మన డైట్‌లో చేర్చుకుంటే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. కొల్లాజెన్ షాట్ తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉంటాయి.?

కొల్లాజెన్ షాట్ ఇలా తయారు చేసుకోండి..

బోన్ బ్రోత్ - 1 కప్పు, స్వచ్ఛమైన జెలటిన్ పౌడర్ - 1 టేబుల్ స్పూన్, తేనె - 1 టీస్పూన్, నిమ్మరసం - రుచికి సరిపడా.

ఒక సాస్పాన్‌లో బోన్ బ్రోత్ వేసి మరిగే వరకు తక్కువ మంటపై వేడి చేయండి. వేరే గిన్నెలో జెలటిన్ పౌడర్ వేసి చల్లటి నీళ్లతో మిక్స్ చేయండి. దీన్ని మరుగుతున్న బోన్ బ్రోత్‌లో వేసి బాగా కలపండి. ఆ తర్వాత.. మంట ఆర్పి, చల్లారనివ్వండి. దీనిలో కొంచెం తేనె, నిమ్మరసం వేసి మిక్స్ చేయండి. దీన్ని షాట్ గ్లాస్ సర్వ్ చేసుకుని ఎంజాయ్ చేయండి. మీకు ఆరోగ్య సమస్యలు, అలెర్జీలు ఉంటే.. మీ డాక్టర్‌ను సంప్రదించి ఇది తీసుకోవడం మంచిది.

**కీళ్ల ఆరోగ్యానికి మంచిది..**

కొల్లాజెన్ కీళ్ల ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి సహాయపడుతుంది. కొల్లాజెన్ రిచ్ షాట్ తీసుకుంటే.. కీళ్ల నొప్పులు తగ్గుతాయి, కీళ్ల ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. అంతేకాదు కొల్లాజెన్ ఎముకల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఎముకల నిర్మాణాన్ని ప్రేరేపిస్తుంది. వయస్సు మీద పడిన తర్వాత.. బోలు ఎముకలు వ్యాధి ముప్పును తగ్గించడానికి కొల్లాజెన్ సహాయపడుతుంది.

**చర్మ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది..**

చర్మ స్థితిస్థాపకత, హైడ్రేషన్‌కు కొల్లాజెన్ అవసరం. సరిపడా కొల్లాజెన్ తీసుకోవడం వల్ల.. చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చిన్నవయస్సులోనే వృద్ధాప్య ఛాయలు రాకుండా రక్షిస్తుంది. కొల్లాజెన్ చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. ముడతలు, సన్నని గీతల రూపాన్ని తగ్గిస్తుంది.

**పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది..**

బోన్ బ్రోత్‌లో అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన గట్ లైనింగ్‌కు మద్దతు ఇస్తాయి, జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. కొల్లాజెన్-రిచ్ షాట్‌లు తీసుకుంటే.. గట్ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది లీకీ గట్ సిండ్రోమ్ లక్షణాలను తగ్గిస్తుంది. సమతుల్య గట్ ఫ్లోరాను నిర్వహిస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, వాపును తగ్గిస్తుంది.

**రోగనిరోధకశక్తిని మెరుగుపరుస్తుంది..**

బోన్ బ్రోత్‌లో మినరల్స్, పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థ పనితీరుకు మద్దతు ఇస్తాయి. కొల్లాజెన్ - రిచ్ షాట్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**జుట్టు, గోళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది..**

మన జుట్టు ఆరోగ్యంగా, బలంగా ఎదగడానికి కొల్లాజన్ తోడ్పడుతుంది. కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గితే.. జుట్టు బలహీనపడుతుంది. ఇది కణజాలాల ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది, కణాల సమగ్రతను కాపాడుతుంది.

# శీతాకాలం షుగర్ కంట్రోల్‌లో ఉండాలంటే..




శీతాకాలంలో షుగర్ పేషెంట్స్ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలిని నిపుణులు సూచిస్తున్నారు. శీతాకాలంలో చలి కారణంగా.. రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. శీతాకాలంలో నమోదయ్యే అత్యల్ప ఉష్ణోగ్రతల వల్ల డయాబెటిక్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలు బాగా పెరుగుతాయి. అంతేకాదు, ఈ సీజన్‌లో ఎక్సర్‌సైజ్‌ను నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. దీని కారణంగా బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతూ ఉంటాయి. దీర్ఘకాలం పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో లేకపోతే.. గుండె, కిడ్నీ, నరాలు, కళ్ల సమస్యలు ఎదురయ్యే ముప్పు పెరుగుతుంది. శీతాకాలం డైట్‌లో కొన్ని సూపర్ ఫుడ్స్ చేర్చుకుంటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని నిపుణులు అంటున్నారు.

**ఆరెంజ్..** ఆరెంజ్‌లో పొటాషియం, ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు, దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. ఇది బ్లడ్ షుగర్ లెవల్స్ సడెన్‌గా పెరగకుండా నియంత్రిస్తుంది. తద్వారా చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. ఆరెంజ్‌లోని విటమిన్ సి.. ఇమ్యూనిటీని పెంచడమే కాదు.. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది.. ఇది దెబ్బతిన్న కణాలను పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ సైడ్ ఎఫెక్ట్స్‌ను తగ్గిస్తుంది.

**పచ్చి పసుపు..** శీతాకాలంలో పచ్చి పసుపు పుష్కలంగా ఉంటుంది. పసుపులో కర్కుమిన్ ఉంటుంది, దీనిలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి.. అనుకూల ప్రభావాన్ని చూపిస్తాయి. అంతేకాదు, కర్కుమిన్ కర్కుమిన్ హైపర్గ్లైసీమియా, ఇన్సులిన్ నిరోధకత, హైపర్లిపిడెమియా (అధిక కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ తగ్గించే గుణాలు) గుణాలు ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మీరు రోజూ పచ్చి పసుపు టీ తాగితే.. రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి.

**ఉసిరి..** షుగర్ పేషెంట్స్‌కు.. ఉసిరి సూపర్‌ఫుడ్ అనొచ్చు. ఉసిరిలో క్రోమియం అధికంగా ఉంటుంది.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. అంతేకాదు, దీనిలో పుష్కలంగా ఉండే విటమిన్ 'సి' ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. ఈ గుణాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తుంది. మీరు ఉసిరికాయను.. పచ్చి లేదా నల్ల మిరియాల పొడితో తినొచ్చు. ఉసిరిని జ్యూస్‌గా చేసుకుని కూడా తాగొచ్చు.

**దాల్చిన చెక్క టీ..** దాల్చిన చెక్కలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. దాల్చిన చెక్క కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుందని అనేక అధ్యయనాలు నిరుపించాయి. ఇది గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది. రోజూ దాల్చిన చెక్కను ఆహారంలో తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది ఇన్సులిన్ ప్రభావాలను అనుకరిస్తుంది, కణాల ద్వారా గ్లూకోజ్‌ను గ్రహించడాన్ని పెంచుతుంది. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.

**క్రూసిఫరస్ కూరగాయలు..** చలికాలంలో క్రూసిఫెరస్ కూరగాయలు ఎక్కువగా లభిస్తుంటాయి. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ.. క్రూసిఫరస్ కూరగాయల ఫ్యామిలీలోకి వస్తాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఫైబర్, జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. ఆకలిని భావాలని తగ్గిస్తుంది. ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. బ్రకోలీలో సల్ఫోరాఫేన్ అనే పదార్థం ఉంటుంది. ఇది బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గిస్తుంది. అంతేకాదు, వీటిలో అధికంగా ఉండే విటమిన్ K.. శీతాకాలం అంతటా గుండె వాల్వ్ అడ్డంకి ప్రమాదాన్ని తగ్గిస్తుంది, రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.

**యాపిల్స్..** యాపిల్స్‌లో విటమిన్ సి, ఫైబర్, యాంటీ యాక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. యాపిల్‌లో ఉండే ఫైబర్, పాలీఫినోల్స్.. కార్బోహైడ్రేట్ల శోషణను తగ్గిస్తాయి. తద్వారా రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా నిలువరిస్తాయి. యాపిల్‌లో చక్కెర ఉంటుంది. అయితే, అది ఫ్రక్టోస్ రూపంలో ఉంటుంది. ఈ ఫ్రక్టోస్ రక్తంలోని చక్కెర స్థాయిపై పెద్దగా ప్రభావం చూపదు. యాపిల్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. దీంతో చక్కెరస్థాయి పెరగకుండా ఉంటుంది. యాపిల్ గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తుంది.

# డ్రైఫ్రూట్స్‌కి సమానంగా వీటిలో పోషక విలువలు, ఏంటవి?

డ్రై ఫ్రూట్స్. ఈమధ్య చాలామంది డ్రైఫ్రూట్స్ తింటున్నారు. దీనితో వాటి ధరలు కూడా పెరిగిపోతున్నాయి. డ్రైఫ్రూట్స్ కొనలేనివారు వాటికి బదులుగా ఈ 7 చౌకైనవి తినవచ్చు. అవేమిటో తెలుసుకుందాము.

**వేరుశెనగలు-** బాదంపప్పుకు బదులు వేరుశెనగ తినవచ్చు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, సెరోటోనిన్, ఐరన్, కాల్షియం, జింక్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.

**అరటిపండు-** అరటిపండు కూడా ఖర్జూరం వలె పోషకమైనది. అరటిపండులో ఫైబర్, సోడియం, ఫాస్పరస్, పొటాషియం, కాల్షియం ఉంటాయి.

పుచ్చకాయ గింజలు- జీడిపప్పులాగే పుచ్చకాయలో కూడా పోషకాలు పుష్కలం. ఐరన్, క్యాల్షియం, ప్రొటీన్లు దీని గింజల్లో ఉంటాయి.

**స్పీడ్-** పిస్తాపప్పులకు బదులుగా స్పీడ్ తినండి. ఇందులో కొవ్వు, పీచు, ప్రొటీన్, ఫైటోకెమికల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.

**శెనగలు-** మీరు గ్రాము ఎండుద్రాక్షకు బదులుగా వీటిని తినవచ్చు. ఎండుద్రాక్షలో లాగానే ఇందులోనూ చాలా కేలరీలు ఉంటాయి.

**పొద్దుతిరుగుడు విత్తనాలు-** వాల్‌నట్‌లకు బదులుగా పొద్దుతిరుగుడు విత్తనాలను తినండి. ఇందులో మాంగనీస్, కాపర్, ఫోలిక్ యాసిడ్, ఒమేగా-3 ఉంటాయి.



సోయాబీన్ - బాదం, వాల్‌నట్‌లకు బదులుగా ఇవి తినండి. ఇందులో ప్రొటీన్లు, బి విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి.

# మాకు రక్షణ కావాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాత్రి 10.30 సమయం లో ఇంటి కి వచ్చి చంపడం దారుణం విశాఖ భూములు కి ధరలు పెరగడం, ఎమ్మార్వో పై వత్తిడి తేవడం, ప్రభుత్వం ఉద్యోగులు కి మెసేజ్ పంపారు అనే పన్నాగం కనిపిస్తుంది ప్రభుత్వం మాకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వ భూములకి మేము రక్షణ గా వున్నాం ఇది ప్లాన్ డ్ మర్డర్ మాత్రమే ఈ రోజు ఎమ్మార్వో కే రక్షణ లేకపోతే సామాన్య మానవుడు పరిస్థితి ఏంటి దోషులను పట్టు కోవాలి.ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి ఒక ప్రభు త్వ ఉద్యోగులు పై చేయి వేస్తే ప్రభుత్వం పై చేయి వేసినట్లు భావించాలి మండల కార్యాలయం వద్ద పోలీసుల బందో బస్తీ ఏర్పాటు చేయాలి విశాఖ రూరల్ మండలం లో కొన్ని వేల కేసు లు పెండింగ్ లో వున్నాయి కనుక స్టాఫ్ ని పెంచాలి తహసీల్దార్ డ్యూటీ లో చంప బడ్డారు కాబట్టి పెద్ద మొత్తంలో ఎక్స్ గ్రేషియా,తన భార్య కి ఉద్యోగం ఇవ్వాలి అని డిమాండ్ సిపి వ్యక్త పరిచిన ఇమీడియట్ యాక్షన్ కి ధన్యవాదాలు దోషులకు ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్.

## సొంత పార్టీ వైసీపీ చెంతకు తిరిగి చేరిన 12వ వార్డు కుటుంబాలు

### కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రతిపక్ష పార్టీ నాయకులు మాయ మాటలు నమ్మి నమ్ముకున్న పార్టీని కాదని ఇటీవల కాలంలో టిడిపిలో చేరిన 12వ వార్డుకు చెందిన కొన్ని కుటుంబాలు తాము మోసపోయాము అని, అక్కడ ఒరిగేది ఏమీ లేదని గ్రహించి తమ బ్రతుకు వైసీపీ తోనే అని బలంగా నమ్మి నేడు తమ వార్డు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు సమక్షంలో క్యాంప్ కార్యాలయంలో ఆయన చేతులు మీదుగా పార్టీ కండువా వేసుకుని తమ సొంత గూటికి చేరడం జరిగినది. చేరిన వారు పసుమర్తి శ్రీరామ్ మూర్తి, పసుమర్తి సంతోష్ కుమార్, మొనంగి దుర్గాప్రసాద్, మోనంగి వాసుదేవరావు, పిల్లి జగదీశ్వరరావు, గంట శంకర్రావు, డి దాసు, కలింగ లక్ష్మి, టీ రోజా, పసుమర్తి కిషోర్, పిల్లి శివాజీ, పిల్లి ఏకాసు తదితరులు అందరికీ ఎమ్మెల్యే ఆహ్వానం పలుకుతు పేదల అభ్యున్నతి వైసీపీ తోనే సాధ్యమని ఎవరు ఎన్ని అబద్ధాలు చెప్పినా నమ్మి మోసపోయే స్థితిలో ప్రజలు లేరనే విశయం ఇందుకు ఉదాహరణ అని ఎమ్మెల్యే తెలుపుతూ అందరికీ సమాన అభివృద్ధి వైసీపీ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు తాడ్డి శంకర్రావు, సఫి, జలాల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

### అవగాహనా ర్యాలీలో డిటిసి రవీంద్రనాథ్



**విజయనగరం:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రాంతీయ రవాణాశాఖ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జిఆర్ రవీంద్రనాథ్ కోరారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ, ప్రమాదాలు సంభవిస్తే హెల్మెట్ ధారణవల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చునని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రోడ్డుపై వాహనాలు నడిపేవారే కాకుండా, పాదచారులు సైతం రహదారి భద్రతా నియమాలను తెలుసుకోవాలని సూచించారు. వీటిపై అందరికీ సంపూర్ణ అవగాహన ఉంటే, చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. దీనికోసం రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతోందని రవీంధ్రనాథ్ చెప్పారు.

రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీని స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిఐ రంగనాథ్ ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్‌టిసి కాంప్లెక్స్, మయూరి జంక్షన్, సంతకాల వంతెన, కలెక్టరాఫీసు, ఆర్‌టిఓ ఆఫీసు వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఓ రమేష్, ఎంవిఐలు ఎవి రమణ, యు. దుర్గాప్రసాద్, కెఆర్‌ఎస్‌పి ప్రసాద్, ఎఎంవిఐలు వి.శ్రావ్య, వి.ఐశ్వర్యలక్ష్మి, సిబ్బంది, భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లింలకు టికెట్ ఇచ్చే పార్టీ నే గేలిపిస్తాం

## మక్కా మసీదు అధ్యక్షుడు షేక్ మున్నీర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలో ముస్లింలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని మక్కా మసీదు అధ్యక్షుడు షేక్ మున్నీర్ కోరారు. నగరంలో గల పది మసీదులకు చెందిన ముస్లిం వర్గానికి చెందిన నేతలు డాబా గార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్, లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. షేక్ మున్నీర్ మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర లో 34 అసెంబ్లీ స్థానాలు వున్నాయి. 1994 లో ఎస్.ఏ. రెహమాన్ ను గెలిపించాము అన్నారు. విశాఖలో 1972 లో కూడా ముస్లిం నేత గెలిచారు అని గుర్తు చేశారు. జిల్లా జనాభాలో రెండో స్థానంలో వున్నా సరే చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యం లేదని విచారం వ్యక్తం చేశారు.

ముస్లింల సమస్యల పరిష్కారం కోసం చట్ట సభల్లో ప్రాతినిధ్యం కావాలి అని కోరారు. విశాఖ జిల్లా బాగా అభివృద్ధి చెందింది. జిల్లాలో మూడు లక్షల 50 వేల ముస్లిం జనాభా వుంది. వచ్చే ఎన్నికల్లో ముస్లింలకు టికెట్ ఇచ్చే పార్టీ నీ గెలిపిస్తాం అని పేర్కొన్నారు. ముస్లిం నేత బాబు మాట్లాడుతూ, దక్షిణ, ఉత్తర నియోజక వర్గంల లో ముస్లిం నేతలకు టికెట్స్ ఇవ్వాలి అని కోరారు.

దక్షిణ నియోజక వర్గంలో 25 వేల ముస్లిం ఓటర్లు వున్నారు అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ముస్లింలకు టికెట్ ఇవ్వకుంటే, ముస్లిం నేతలను ఇండిపెండెంట్ గా రంగంలో దించే ఆలోచన వుంది అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అన్ని రాజకీయ పార్టీలు ముస్లిం లకు అన్యాయం చేస్తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో 120 మసీదులు వున్నాయి అని గుర్తు చేశారు. రాష్ట్రంలోవిజయ వాడ నుంచి ఇచ్చాపురం వరకు ఐదు స్థానాలు గెలిచే సత్తా వుంది అని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో ముస్లిం నాయకులు సనా వుల్లా, జమీల్ అహ్మద్, అబ్దుల్ రహీమ్, అబ్దుల్ అజీజ్, అహ్మద్ తుల్లా, రవూఫ్, జియ ఉల్ హన్, రహమాన్, పలు మసీదుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 10న 'చేయూత'లో మెగా రక్తదాన శిబిరం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** చేయూత సంస్థ ఆధ్వర్యంలో ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి సహకారంతో ఈ నెల 10న స్థానిక శ్రీనగర్ ఆదిత్య స్కూల్ ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చేయూత సంస్థల అధ్యక్షులు రవి తెలిపారు. చేయూత సంస్థ 6వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల సహకారంతో వెయ్యి రోజుల నిత్యాన్నదాన కార్యక్రమం పూర్తయిన సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని రోటరి బ్లడ్ బ్యాంక్ మరియు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త సహకారంతో సుమారు వెయ్యి మంది రక్తదాతలు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తారని, తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కొరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించ దలిచామని రవి వివరించారు. ఇదే సందర్భంగా **'ఓ యువతా మేలుకో'** అనే అంశంపై బిజినెస్ ఆచార్య, మాస్టర్ మోటివేటర్ బ్రదర్ షఫి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తారని రవి వివరించారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆదిత్య చైర్మన్ శేషారెడ్డి సహకారంతో నిర్వహించనున్న ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేయవల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేసారు.

మెగా రక్తదాన శిబిర పోస్టర్‌ను రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.ఎస్.వి.ఎస్.రావు, క్లబ్ అధ్యక్షులు నరహరిశెట్టి రవికృష్ణ, రోటరి అసిస్టెంట్ గవర్నర్ ఉదయభానులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ శ్యామ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడు తుందని, యువతతో పాటు ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొనవల్సిందిగా కోరారు. గత ఆరు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే చేయూత సంస్థ ప్రజల అభిమానాన్ని చూరగొనడమే కాక, విపత్కర సమయాలలోను అండగా నిలిచిందని శ్యామ్ వివరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చందుతో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మత్స్యకారులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రస్తుతం కేంద్రం సమర్పించిన బడ్జెట్ మత్స్యకారులను తీవ్ర నిరాశకు గురి చేసిందని నేషనల్ ఫిష్ వర్కర్స్ ఫోరం(ఎన్ఎఫ్ఎఫ్) ప్రెసిడెంట్ కె.లక్ష్మి విమర్శించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు ఇతోధికంగా పాటుపడుతున్న మత్స్యకార రంగాన్ని, మత్స్యకారులను కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్లో తీవ్ర నిరాశకు గురి చేసిందని ఆమె విమర్శించారు. ఈ బడ్జెట్లో వాతావరణ స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతను గుర్తించినప్పటికీ పర్యావరణ చట్టాలను బలోపేతం చేయడం మరియు తీర ప్రాంతాల శంకుస్థాపనలను నిలిపివేయడం తక్షణ అవసర మన్నారు. సముద్ర జీవావరణ శాస్త్రాన్ని నాశనం చేసే విధంగా వున్న తీర ప్రాంత ఆక్వా కల్చర్ను అదుపు చేయాలన్నారు. తాము థాయిలాండ్ తదితర దేశాల్లో ఆక్వాకల్చర్ యొక్క ప్రభావాలను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. మత్స్య విధాన రూపకల్పనలో మరింత సమగ్రమైన మరియు సంప్రదింపుల విధానం కోసం కృషి చేయాలన్నారు. చిన్న స్థాయి మత్స్యకారుల వాయిస్‌లు వినిపించేలా వారి ఆందోళనలకు సరైన పరిష్కారాలు చూపాలన్నారు. తమ ఫోరమ్ మత్స్య రంగం యొక్క దీర్ఘకాలిక సాధ్యతను మరియు చిన్న తరహా మత్స్యకారులు మరియు జీవావరణ శాస్త్రాన్ని రక్షించే తీరప్రాంత హక్కుల చట్టం కోసం డిమాండ్ చేస్తుందన్నారు. ప్రస్తుత బడ్జెట్ చిన్న తరహా మత్స్యకారుల ఒత్తిడి, వైల్డ్ క్యాప్చర్ ఫిషరీస్ సుస్థిరతను పరిష్కరించడంలో ఎటువంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. ఆర్థికమంత్రి ప్రతిపాదించిన ఐదు ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల వల్ల మత్స్యకారులకు ఒరిగేదేమీ లేదన్నారు. ఫోరం సెక్రటరీ జి.రాము మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన ద్వారా ఆక్వా కల్చర్ ఉత్పాదనలు రెట్టింపు చేసి వాటి ఎగుమతుల ద్వారా 51లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని ప్రణాళికలు వేయడం వల్ల 2 కోట్ల మంది మత్స్య కారులు నిర్వాసితులయ్యే ప్రమాదం వుందన్నారు. అలా అయితే మత్స్యకారేతర మాఫియా తమ జీవనోపాధిని నియంత్రిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫోరం విజయ నగరం, శ్రీకాకుళం జిల్లాల వైస్ ప్రెసిడెంట్ కొర్లయ్య మాట్లాడుతూ బ్లూ ఎకానమీ 2.0 పై ప్రభుత్వం దృష్టి సారించడం పట్ల ఆందోళన చెందుతున్నా మన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాలన్నారు.

# రా కదలిరా బహిరంగ సభ విజయవంతం చేయండి

## జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు ఆడారిలి మంజు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 5వ తేదీన మాడుగుల నియోజకవర్గం కే కోటపాడు మండలం గొండుపాలెం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రా కదిలి రా బహిరంగ సభకు తెలుగు మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారు మంజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం విధ్వంస పాలనకు చరమగీతం పాడాలని విముక్తి ఆంధ్రప్రదేశ్ కోసం తెలుగుదేశం జనసేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు బహిరంగ సభలకు ప్రజల విశేషంగా పాల్గొంటున్నారని జగన్ రెడ్డి వైసీపీ పాలన కు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేస్తున్నారని అలాగే అనకాపల్లి జిల్లాలో ఈనెల 5వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు గొండుపాలెంలో జరుగు బహిరంగ సభకు అన్ని నియోజకవర్గాల నుండి తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి 1000 మంది చొప్పున పాల్గొనే విధంగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని మంజు శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సుకల రమణమ్మ ఉపాధ్యక్షురాలు కాయల ప్రసన్నలక్ష్మి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వేదుల సూర్యప్రభ జిల్లా కార్యదర్శి బిసెట్టి హేమ జిల్లా ఉపాధ్యక్షురాలు బత్తుల లక్ష్మి రాష్ట్ర అంగన్వాడి ఉపాధ్యక్షురాలు రాజాన నారాయణమ్మ మహిళా నాయకులు కూరాకుల భారతి బుద్ధ చంద్రావతి పులిజాల విజయ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలోని సాయిబాబా మందిరానికి లక్ష రూపాయల విరాళమిచ్చిన యాచకుడు



విజయవాడ ముత్యాలంపాడులోని సాయిబాబా మందిరానికి ఓ యాచకుడు లక్ష రూపాయల విరాళం ఇచ్చాడు. ఆలయం వద్ద బిచ్చమెత్తుకుని జీవించే యాదిరెడ్డి మందిర అభివృద్ధికి తనవంతు సాయంలో భాగంగా ఈ విరాళం ఇచ్చారు. మందిరం గౌరవాధ్యక్షుడు గౌతమ్‌రెడ్డికి ఆ సొమ్ము అందించారు.

ఆలయం వద్ద భిక్షాటన చేస్తూ సంపాదించే సొమ్మును తిరిగి స్వామికే ఇవ్వడం ఆనందంగా ఉందని, ఇకపైనా ప్రతీ రూపాయి దైవ కార్యానికే అందిస్తానని ఈ సందర్భంగా యాదిరెడ్డి తెలిపారు. తన జీవితం బాబా సేవకే అంకితమన్న ఆయన ఆలయ అభివృద్ధికి ఇప్పటి వరకు రూ. 8.54 లక్షల విరాళం ఇవ్వడం గమనార్హం.


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ యాజ్ఞవల్క్య పరిషత్

శ్రీ సూర్య యాజ్ఞవల్క్య పీఠం

చినముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం - 531 173.

మాఘమాసములో జరుగు పూజలు, కళ్యాణములు మరియు సూర్య నమస్కారములు

మాఘమాస ఉత్సవాలు ప్రారంభం

తేది 10-02-2024 శనివారం
తేది 11-02-2024 మొదటి ఆదివారం
తేది 14-02-2024 శ్రీ పంచమి (సరస్వతిదేవి జయంతి అక్షరాభ్యషములు)
తేది 16-02-2024 రథసప్తమి
తేది 18-02-2024 రెండవ ఆదివారం
తేది 20-02-2024 శ్రీసూర్యనారాయణమూర్తి మరియు శ్రీ యాజ్ఞవల్క్య మహర్షి కళ్యాణం
తేది 24-02-2024 శ్రీ యాజ్ఞవల్క్య మహర్షి పట్టాభిషేకం (మాఘపౌర్ణమి)
తేది 25-02-2024 3వ ఆదివారం
తేది 03-03-2024 4వ ఆదివారం
తేది 08-03-2024 మహాశివరాత్రి అభిషేకం
తేది 10-03-2024 ఆఖరి మాఘమాస ఆదివారం

1. మొత్తము పూజలకు అనగా పంచామృత అభిషేకములకు, ఐదు (5) ఆదివారములు మరియు రథసప్తమితో జరుగు సూర్య నమస్కారములకు మరియు శ్రీ సూర్యనారాయణమూర్తి శ్రీ యాజ్ఞవల్క్య మహర్షి కళ్యాణములకు కలిపి మొత్తముగా రూ॥ 1000/-లు
పైన పేర్కొన్న కళ్యాణములు రోజున అనగా తేది 20-02-2024 (మంగళవారం) అన్నప్రసాదము కలదు
2. పంచామృత అభిషేకములు : 5 (ఐదు) ఆదివారములు మరియు రథసప్తమితో కలిపి రూ॥ 900/-లు
3. శ్రీ సూర్య నమస్కారములు : 5 (ఐదు) ఆదివారములు మరియు రథసప్తమితో కలిపి రూ॥ 900/-లు
4. 30 రోజులకు మాఘమాసములో పూజకు రూ॥ 300/-లు
5. శ్రీ సూర్యనారాయయమూర్తి, శ్రీ యాజ్ఞవల్క్య మహర్షి కళ్యాణములకు రూ॥ 600/-లు (దంపతులకు గాని, విడిగా గాని చేసుకొన్న వారికి కళ్యాణ ప్రసాదము ఇవ్వబడును) మరియు వారికి భోజన సదుపాయము కలదు.
6. సూర్య నమస్కారములకు ఒక్కొక్క ఆదివారం మరియు రథసప్తమి రూ॥ 200/-లు
7. పంచామృత అభిషేకము ఒక సంవత్సరమునకు అనగా సంవత్సరములో వచ్చు ప్రతీ ఆదివారం మరియు పర్వ దినములో జరుగు అభిషేకములకు మిమిత్తము రూ॥ 500/-లు

ప్రసాదముల కొరకు మరియు అన్నదానము కొరకు దాతలు యొక్క ఇష్టమును బట్టి విరాళములు ఇవ్వవచ్చు, అన్న ప్రసాదములకు 5(ఐదు) మాఘమాస ఆదివారములలో ఒక్కొక్క ఆదివారమునకు రూ॥ 10,000/- లు అన్న ప్రసాదముకు రథసప్తమి రోజున (సూర్య జయంతి) ఒక్కటికి రూ॥ 20,000/-లు

విన్నపము : దయచేసి పైన పేర్కొనబడిన వాటిలో మీకు తోచిన వాటికి ఔదార్యముతో విరాళము ఇచ్చి, మీరు మరియు మీ యొక్క కుటుంబ సభ్యులు శ్రీ సూర్య నారాయణ స్వామి వారి ఆశీస్సులు పొందగలరు.

విరాళము ఇచ్చు దాతలు క్యూఆర్. కోడ్ గాని, బ్యాంక్ అంకౌంట్ గాని ఉపయోగించగలరు.
Union Bank
A/c No. 142610011002788
IFSC No.: UBIN0814261

Ravi Chandra Cell : 94414 25102
Sai Krishna Cell : 96424 42018
Sahaja Associates
3M | HOME TMTL Rainy Kirloskar
# 46-18-16, Mandavari Street, Dondaparthy, Visakhapatnam - 16
E-mail : sahaja.com@gmail.com, Web : www.sahajaassociates.com

అధ్యక్షులు : శ్రీమతి గంపా గాయత్రి
సెల్ : 9989789477
కార్యదర్శి : శ్రీ బాల్లాప్రగడ సూర్యనారాణమూర్తి
సెల్ : 9177354374
శ్రీయాజ్ఞవల్క్య పరిషత్

# తహసీల్దార్ హత్యపై సమగ్ర విచారణ జరిపించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు కేజీహెచ్ మార్చురీ వద్ద తహశీల్దార్ కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన అనంతరం పత్రికా విలేకరు లతో మాట్లాడుతూ తహసీల్దార్ రమణయ్య హత్య, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రి జగన్ సమగ్ర విచారణ జరిపించి నేరస్తు లకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసు కోవాలని ఆ బాధ్యత తమదేనని ఈ సందర్భంగా తెలుపుతూ ఇటువంటి సంఘటనలు రాయలసీమ ప్రాంతా ల్లోనే జరిగేవి కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రశాంతమైన విశాఖపట్నంలో కూడా ఇటువంటి సంఘటనలు జరిగడం పునరా వృతం కావడం ఎంతో శోచనియం చంద్రబాబు నాయుడు హయాంలో ఇటువంటి సంఘటనలు జరిగితే వెంటనే హెూం మంత్రి మరియు డిజిపిని పోలీసులు సిబ్బందిని పంపించి సమగ్ర విచారణ జరిపి దోషులకు వెంటనే శిక్ష పడేలా చేసేవారు కానీ ఈ ముఖ్యమంత్రి ఈ సంఘటనపై ఇప్పటివరకు కనీసం నోరు మెదపలేదు సరి కదా సిద్ధం కావాలి మీటింగులపై ఆయన ఎంతో బిజీగా ఉన్నారు. ఒక మండల స్థాయి అధికారులే ఇలా హత్య కాబడితే సామాన్య ప్రజల పరిస్థితి ఏ రకంగా ఉంటుందో ఆలోచించాలి సామాన్య ప్రజలు భయభ్రాంతులకు గురై విశాఖపట్నంలో జీవించుటకు భయపడుతున్నారు ఈ సంఘటన లో కేవలం రాజకీయ కోణం ఉందా లేదా అనేది చెప్పడం ఇప్పుడు సందర్భం కాదు కానీ ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం ముఖ్యమంత్రి ఖచ్చితంగా చెప్పి ఈ హత్య ఉదంతంపై సమగ్ర విచారణ జరిపి నేరస్తులను శిక్షించేస్తారనే టటువంటి భయం నేరస్తుల్లో లేదు ఈ పాలనలో కేవలం నేరస్తులకు భూమాఫియా చేసే వాళ్లకు విచ్చలవిడిగా ఉంది దీనికి తోడు గంజాయి వంటి మాదగ ద్రవ్యాలు అందుబాటులోకి విచ్చల విడిగా రావడం ఈ ప్రభుత్వ వైఫల్య మని తెలుస్తుంది ఇటువంటి సంఘ టనలు అధికారులైన ఎవరైనా పరిపాలించే రాజు ఎలా ఉంటాడో ఆ రాజ్యంలో ప్రజలు అలాగే ఉంటా రనేది యధా రాజా తథా ప్రజా అనే టటువంటి సామెత ఉన్నది ఒక మండల స్థాయి అధికారులకే రక్షణ లేని ఈ ప్రభుత్వం వ్యర్థ ప్రభుత్వం విశాఖలో ఇటువంటి భూ సంబం ధిత మాఫియా హత్య విచ్చలవిడిగా జరిగుతుంటే ఇటు ప్రజలు అటు అధికారులు భయభ్రాంతులకు గురవుతుంటే ప్రభుత్వం ఎందుకు దీనిపై సీరియస్ గా చర్యలు చే పట్టడం లేదు ఇప్పటివరకు ముఖ్య మంత్రి ఎటువంటి స్టేట్మెంట్ కూడా చెప్పలేదు ఈ హత్య వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఇందులో ఉందనేది మా యొక్క అభిప్రాయం వారనే కాదు ఎవరైనా వారిని శిక్షించే ప్రయత్నం చేయడం లేదు ఈ ముఖ్య మంత్రికి కేవలం బటన్ నొక్కడం ఇతర అక్రమ కబ్జాలు వాటిపై దృష్టి సారించారే తప్ప ఇటువంటి రక్షణ చర్యలు పై దృష్టి సారించలేదు ఆఖరికి అధికార పార్టీకి చెందిన అంటే వాళ్ల పార్టీ ఎంపీ కుటుంబాన్ని వాళ్ళ ఇంటి నుంచి కిడ్నాప్ చేసి 48 గంటల తర్వాత విడిచిపెడితే వాటి పై ఎటువంటి సమగ్ర విచారణ గాని ఎటువంటి చర్యలు గాని చేపట్ట కుండా నిశ్శబ్దంగా ఉన్నారంటే ఇది కేవలం వారి యొక్క కను సన్నల్లో జరుగుతుందా అనేద అను మానాలు వస్తున్నాయి మొన్నీమధ్య సాక్షాత్తు కేంద్ర మంత్రి ఈ ప్రాంతంలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో ఎప్పుడు లేని విధంగా భూకబ్జాలకు హత్యోదంతాలకు నిలయమైందని వెంటనే వీటిపై సమగ్ర విచారణ జరి పించి నేరస్థులపై కఠిన చర్యలు జరిగితే ఇవి ఎంతైనా సరే నిలుపు దల చేయగలమని లేకుంటే ప్రజల భద్రతకే ముప్పుని ఆందోళన వ్యక్తం చేశారు తహసిల్దార్ రమణయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడటం జరిగింది వారు ఇంకా ఆ యొక్క షాక్ నుంచి తీరుకోలేదు వారికి వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సాను భూతి తెలుపుతూ మా పార్టీ పరంగా వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలుపుతూ మరొక్క సారి ఈ ముఖ్యమంత్రికి మేము డిమాండ్ చేస్తున్నది వెంటనే హెూం మంత్రిని మరియు బిజెపిని పంపి సమగ్ర విచారణ జరిపి నేరస్తులకి కఠిన శిక్షణ విధించాలని ఈ సంద ర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

# శంషాబాద్ - విశాఖ కేవలం 4.30 గంటల్లోనే అదెలానంటే?



హైదరాబాద్ మహానగరంలో థియేటక్ కు ఒక సినిమాకు వెళ్లి.. మళ్లీ ఇంటికి తిరిగి వచ్చే సమయానికి శంషాబాద్ నుంచి విశాఖపట్నానికి చేరుకునేలా ఒక ప్రాజెక్టును డిజైన్ చేశారు. గంటకు 220 కి.మీ. వేగంతో పరుగులు తీసే ఈ హైస్పీడ్ ట్రైన్ అందుబాటులోకి వస్తే ఇప్పుడు 10-11 గంటల జర్నీ తీసుకుంటున్న స్థానే కేవలం 4.30 గంటల వ్యవధిలోనే హైదరాబాద్ ఎయిర్ పోర్టు శంషాబాద్ నుంచి విశాఖకు చేరుకునే వీలుంటుంది.

అయితే.. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.20వేల కోట్లకు పైనే అవుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పుడు ప్లానింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టు పట్టాల మీదకు వచ్చే సమయానికి ఈ ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. వచ్చే మార్చికి పెట్ (ప్రిలిమినరీ ఇంజనీరింగ్ అండ్ ట్రాఫిక్)సర్వే పూర్తి కానుంది. దీని తర్వాత సమగ్ర సర్వే (డీపీఆర్) కోసం కన్సెల్టెన్సీ ఏర్పాటు చేయనున్నారు. సర్వేలో భాగంగా ఎంపిక చేసిన రూట్ లో ఇంజనీరింగ్ అంశాలపై అధ్యయనం చేశారు.

ఎక్కడెక్కడ వంతెనలు.. ఇతర నిర్మాణాలు చేపట్టాలన్న అంశాలను పరిశీలించారు. రెండు మార్గాల్లో ప్రస్తుతం రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికుల రద్దీతోపాటు.. ఫ్యూచర్ లో వచ్చే హైస్పీడ్ రైళ్లలో ప్రయాణికుల రద్దీ.. డిమాండ్ ఎలా ఉంటుందన్న అంశాలపైనా పెట్ సర్వే నివేదికలో వివరంగా ప్రస్తావించనున్నారు. డీపీఆర్ సర్వేకు మరో 6-8 నెలల సమయం పడుతుందన్నది అధికారుల అంచనా. ఇప్పుడున్న పరిస్థితుల్లో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నానికి 12-13 గంటల సమయం పట్టనుంది. హైదరాబాద్ మహానగరం నుంచి విశాఖకు రోజువారీగా 10 రెగ్యులర్ రైళ్లతో పాటు.. 12 వీక్లీ రైళ్లు అందుబాటులో ఉన్నాయి. రోజుకు 25వేల మందికి పైగా రాకపోకలు సాగిస్తున్నారు. మరో 30వేల మంది వీక్లీ ట్రైన్లలో రాకపోకలు సాగిస్తున్నారు.

శంషాబాద్ ఎయిర్ పోర్టుకు సైతం రాకపోకలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రతిరోజు సుమారు 55వేల మంది ప్రయాణికులు ఉంటున్నారు. అంతర్జాతీయ ప్రయాణికులు 10వేల మంది వరకు ప్రయాణిస్తున్నారు. హైస్పీడ్ రైలుతో విశాఖ నుంచి అమెరికాకు.. దుబాయ్.. యూరోప్ తదితర దేశాలకు రాకపోకలు సాగించే వారికి శంషాబాద్ ఎయిర్ పోర్టు అనువుగా మారనుంది. రెండు వైపులా ప్రయాణాలు చేసే వారు.. విమాన ప్రయాణికుల అవసరాలు తీరేందుకు వీలుగా ఈ ప్రాజెక్టు ఉంటుందని చెబుతున్నారు.

అనుకున్నది అనుకున్నట్లుగా పనులు సాగితే.. ఐదారేళ్లలోనే తెలుగు రాష్ట్రాలకు హైస్పీడ్ రైలు అందుబాటులోకి రానుంది. వేగవంతమైన హైస్పీడ్ రైల్ కు ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే బాగుంటుందన్నది ఇంజనీరింగ్ వర్గాల అభిప్రాయం. అయితే.. నేల మీద హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తే నిర్మాణ వ్యయం తగ్గుతుంది. అదే సమయంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే మాత్రం ఇప్పుడు అనుకుంటున్న అంచనాలకు రెట్టింపు వ్యయం అయ్యే వీలుంది. అందుకే.. ఈ రెండింటిలో ఏ పద్ధతికి ఎంపిక చేయాలన్నది డీపీఆర్ తర్వాత డిసైడ్ చేయటం మంచిదంటున్నారు.

# మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు పార్లమెంట్ పరిధి లో ఉన్న మన్యం జిల్లా కురుపాం నియోజక వర్గ ముఖ్య నాయకులతో సమావేశం ఐయ్యారు ఈ సమావేశం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ అని, 50,892 ఖాళీలుంటే, 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమేనని పేర్కొన్నారు. డీఎస్సీ పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని, నిరుద్యోగుల్ని మరోసారి వంచించడానికి సీఎం జగన్ సిద్ధమయ్యాడని, జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్న రేళ్లు జగన్ చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించిందని, ఇప్పుడు జగన్ రెడ్డి కేవలం 6,100 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా బొత్సా కల్లబొల్లి మాటలు చెప్తున్నారన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా చేసిన ఏటా మెగా డీఎస్సీ.. జాబ్ క్యాలెండర్.. 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో జగన్ సమాధానం చెప్పాలి జగన్ నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో 24శాతం ఉందన్నారు. యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్ గా జగన్ మోహన్ రెడ్డి మార్చారన్నారు. కల్తీ మద్యం అమ్మకాలతో మద్యమద్యాంధ్రప్రదేశ్గా గంజా యి ఉత్పత్తిలో నంబర్ వన్ గా రాష్ట్రాన్ని చేసి గంజాయాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత జగన్ రెడ్డికే దక్కిందన్నారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పించలేని జగన్ రెడ్డి చేతగానితనంతో రాష్ట్రవ్యాప్తంగా 1745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉంటే గంజాయి.. కల్తీ మద్యం తాగి సైకోలు అవుతామన్న భయంతోనే యువత ఉపాధి కోసం పొరుగురాష్ట్రాలకు వలస పోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేయడం దారుణమన్నారు. ఆ విధానం విద్యార్థుల జీవితాలతో ఆటలాడడంతో సమానమన్నారు.ముఖ్యమంత్రి విద్యార్థులకు జగన్ మేనమావ కాదని... సైకో మామని సంభోదించారు. జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షను వాయిదా వేయడమంటే... విద్యావ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగించడమేనన్నారు. విద్యా వ్యవస్థతో జగన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని, సభ కోసం 5 లక్షల మంది విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయకూడదని ఈ ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ కి తెలియదా అని ప్రశ్నించారు. తెదేపా పాలనలో పెట్టుబడులు... జగన్ రెడ్డి పాలనలో గంజాయి ఆర్థిక ఉగ్రవాది జగన్ పాలకుడు అవడంతో రాష్ట్రంలో వనరులన్నీ దోపిడీకి గురై అరాచకం రాజ్యమేలుతోందని అదిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు దేశం రాష్ట్రానికి కంపెనీలు తీసుకొస్తే జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి గంజాయిని తెచ్చాడని ఆరోపించారు. అధికారా వైకాపా నేతల కనుసందుల్లో రాష్ట్రంలో గంజాయి విచ్చల విడిగా స్మగ్లింగ్ జరుగుతోందని ఆరోపించారు. జగన్ రెడ్డి పాలనలో విచ్చల విడి గంజాయి స్మగ్లింగ్ వల్ల ఆ గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి స్మగ్లింగ్ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలిపోతోందని, తెదేపా పాలనలో పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉండే ఆంధ్ర ప్రదేశ్ ...నేడు వైకాపా పాలనలో స్మగ్లింగ్ లో ముందు వరుసులో నిలవడం సిగ్గుచేటని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు కురుపాం నియోజక వర్గ ఇంచార్జీ తోయిక జగదీశ్వరీ రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వీరేశ్ చంద్ర దేవ్ మఠ్రపు పురుషోత్తం నాయుడు రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మరదాన తవిటి నాయుడు గారు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ముదిలి బాబు విజయ్ గారు అరకు పార్లమెంట్ బిసి కార్యనిర్వాహక కార్యదర్శి అంబటి తవిటి నాయుడు గారు అరకు బీసీ సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి కోట సుమన్ అరుకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కెన మధుసూదన్ రావు కన్వీనర్ గరుగుబిల్లి వెంకటాపు భారతమ్మ మహిళా కార్యనిర్వాహ కార్యదర్శి కలిసేట్టి కొండయ్య కురుపాం మండల పార్టీ అధ్యక్షులు సుకేష్ చంద్ర పండ (%uచీఖా% రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పాడి సుదర్శన రావు గుమ్మలక్ష్మీపురం మండల పార్టీ అధ్యక్షులు బొంగు సురేష్ ఎంపీపీ జిఎం వలస డొంకాడ రామకృష్ణ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహ కార్యదర్శి జోగి భుజంగరావు క్లస్టర్ జిఎం వలస గొర్ల కిషోర్ పోలూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి గుమ్మలక్ష్మీపురం నందివాడ కృష్ణబాబు అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ కార్యదర్శి పాట్నూరు వెంకట్ నాయుడు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ దేవకోటి వెంకట నాయుడు గారు అరకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు గొట్టాపు త్రినాధరావు యూనిట్ ఇంచార్జ్ వప్పంగి రాఘవులు ఎక్స్ ఎంపీటీసీ అర్నిపల్లి గంగాధర్ నాయుడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# డైట్‌లో "వైబ్రెంట్ డైట్ -2024" పోస్టర్ ఆవిష్కరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) నందు కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ కళాశాల వార్షికోత్సవం లో భాగంగా "వైబ్రెంట్ డైట్ -2024 "పోస్టర్ ను అవిష్కరించారు . ఈ సందర్భముగా చైర్మన్ రత్నాకర్ మాట్లాడుతూ ఈ వార్షికోత్సవం ఫిబ్రవరి 10 వ తేదిన కళాశాలలో "వైబ్రెంట్ డైట్ -2024 "ఘనంగా జరుగుతుందని అన్నారు. .విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం లో భాగంగా ప్రతిసంవత్సరంవైబ్రెంట్ డైట్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు .వార్షికోత్సవం లో భాగంగా విద్యార్థులకు విజ్ఞాన సాంస్కృతిక మరియు క్రీడలలో క్రికెట్ ,వాలీబాల్ ,బ్యాట్మెంటన్ ,కబడీ, ఖో ఖో రన్నింగ్ వంటి అనేక పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఆ రోజున ముఖ్య అతిధుల చేతులమీదుగా బహుమతి ప్రదానం జరుగుతుందని అన్నారు . అదేవిధంగా తమ చదువులో అధిక మార్కులు సాధించిన వారికి , ఉన్నత స్థాయిలో స్థిరపడిన పూర్వపు విద్యార్థులకు మరియు కళాశాలలో నిర్వహించిన వివిధ బహుళ జాతి కంపెనీల లో ప్రాంగణ నియామకాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అతిథుల చేతులమీదుగా సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయని ,సాహితీ చాగంటి గారిచే లైవ్ ప్రదర్శనతో పాటు ప్రముఖ రాక్ బ్యాండ్ యొక్క ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ గా నిలవనుంది . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .ఆర్ .వైకుంఠరావు మరియు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## 23వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 23వ వార్డ్ మద్దిలపాలెం, చైతన్యనగర్, మద్దిలపాలెం గాయత్రి పాఠశాల జంక్షన్ వద్దబీటీ రోడ్ నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన కార్యక్రమం విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం ఎంవివి సత్యనారాయణ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి వార్డ్ కార్పొరేటర్ గుడ్ల విజయ సాయిరెడ్డితో కలసి శనివారం నిర్వహించారు. జివిఎంసి నిధులైన లక్షల 48.50 వేల రూపాయల వ్యయంతోబిటి రోడ్లు, పనులకు గాను ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖను పరిపాలన రాజధాని చేయనున్న నేపథ్యంలో విశాఖను స్మార్ట్ సిటీగా తీర్చు విధంగా ఇప్పటికే ఎన్నో సంక్షేమ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరము ఈపనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు ఎంవివి సూచించారు. కార్యక్రమంలో 23వవార్డు వైసీపీ వార్డ్ సీనియర్ నాయకులు, మహిళలు, పార్టీ శ్రేణులు గ్రామ పెద్దలు,జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛత ఎకో వైజాగ్ 23వ వార్డుకు ఎనిమిదో ర్యాంకు అభినందనీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని స్వచ్ఛత ఎకో వైజాగ్ అవార్డుల (సేవ అవార్డులు )23 వ వార్డ్ పరిశుభ్రత అవార్డుగా ఎనిమిదో ర్యాంకు ఎంపికైనందుకు శనివారం గొలగాని హరి వెంకట కుమారి గారు,పార్లమెంట్ సభ్యులు,తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త. ఎంవివి సత్యనారాయణ, గుడ్ల విజయసాయిసత్య రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ మేరకు వార్డు పర్యటనలో భాగంగా వచ్చిన ఇరువురు కార్పొరేటర్ విజయ సాయి సత్య రెడ్డికి జ్ఞాపికను మరియు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరముగా తీర్చిదిద్దేందుకు వార్డుల మధ్య నిర్వహించిన పోటీల్లో విశాఖ తూర్పు నియోజకవర్గంలో 23వ వార్డు ఎనిమిదవ ర్యాంకు సాధించడం హర్షణీయ మని ఇరువురు కార్పొరేటరులను కొనియాడారు. అనంతరం వార్డు పారిశుధ్య కార్మికులను శానిటరీ ఇన్స్పెక్టర్లను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో 23వవార్డు వైసీపీ వార్డ్ సీనియర్ నాయకులు, మహిళలు, పార్టీ శ్రేణులు గ్రామ పెద్దలు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య ప్రదాయిని డాక్టర్. హెూమి బాబా కేన్సర్ ఆసుపత్రి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** డా. హెూమి బాబా కేన్సర్ ఇనిస్టిట్యూట్ అనకాపల్లి జిల్లాకే ఆరోగ్య ప్రదాయినిగా నిలచిందని జిల్లా కలెక్టరురవి పట్టన్ శెట్టి చెప్పారు. శుక్రవారం అగనంపూడిలో గల డాక్టర్.హెూమి బాబా కేన్సర్ ఆసుపత్రి లో కొత్తగా నిర్మించిన బ్రాసి థెరఫీ సూట్ బ్లాక్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో మంది కేన్సర్ బారిన పడినవారికి ఈ ఆసుపత్రి వరప్రసాదినిగా మారి సేవలందించడం అనకాపల్లి జిల్లాకే గర్వకారణ మన్నారు. అంతే కాకుండా జిల్లాలో వున్న అనేక మందికి వివిధ వైద్య సదుపాయాలు అరదిస్తున్నారని చెప్తూ ఇక్కడ చికిత్సలు ఉచితంగా అందించడం మరో ప్రత్యేకతగా నిలచిందన్నారు. ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలు, వైద్య విధానాలు, చికిత్సలు, సేవలు అందిస్తున్న డాక్టర్లు ఇతర సిబ్బందిని గూర్చి అడిగి తెలుసుకున్నారు, వారిని అభినందించారు. ఆసుపత్రి వాతావరణం ఎంతో ఆహ్లాదంగా వుండడమే కాకుండా అధికారులు, వైద్యులు, సిబ్బంది చూపించే వాత్సల్యంతో వచ్చిన రోగులకు తక్షణ ఉపశమనం కలుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరక్టర్ బార్క్ ప్రతినిధి డాక్టర్ ఉమేష్ మహంత్ శెట్టి, అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ.హేమంత్, ముఖ్య ప్రణాళికాధికారి జిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా అక్కరమాని వెంకటరావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో ఆడుదాం ఆంధ్ర పోటీల్లో భాగంగా విశాఖ తూర్పు నియోజకవర్గం మరియు ఉత్తర నియోజకవర్గం మధ్య జరిగిన కబాడీ పోటీలకు ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గం వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరుజట్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లాలో విజయవంతంగా ఆడుదాం ఆంధ్ర

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరిగిందని రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.చిన్నికృష్ణ తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో అయన మాట్లాడుతూ జిల్లాలోని యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబాడీ, బాడ్మింటన్ ఆటలలో జిల్లా వ్యాప్తంగా యువతీ యువకులు వివిధ స్థాయిలలో పోటీపడ్డారని చెప్పారు. కార్యక్రమం మూలంగా క్రీడలు, ఆటల పట్ల అందరిలో పూర్తి అవగాహన కలిగిందన్నారు. ఈ క్రీడల ద్వారా జిల్లాలో ఉన్న మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో సాంప్రదాయంగా జరిగే తీర్థాలు, పరసలకు ఆడుదాం ఆంధ్ర మరింత శోభనిచ్చిందన్నారు. గ్రామవార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఆటలు ఆరోగ్యాలపై అవగాహన పెరిగిందన్నారు. పిల్లలు, పెద్దలు కూడా ఉత్సాహంగా పాల్గొని క్రీడలను విజయవంతం చేశారని చెప్పారు. క్రీడలను నిర్వహించడంలో ముఖ్య భూమిక పోషించిన మండలాధికారులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పి.డి.లు, కోచ్‌లకు అభినందనలు తెలియజేశారు. పురుషుల విభాగంలో క్రికెట్‌లో పాయకరావుపేట, నర్సీపట్నం జట్లు ప్రథమ ద్వితీయ స్థానలు కైవసం చేసుకోగా, చోడవరం తృతీయ స్థానంలో నిలచిందన్నారు. వాలీబాల్‌లో చోడవరం, మాడుగుల జట్లు ప్రథమ ద్వితీయ స్థానలు కైవసం చేసుకోగా, అనకాపల్లి తృతీయ స్థానంలో నిలిచింది. ఖోఖోలో అనకాపల్లి, ఎలమంచిలి జట్లు ప్రథమ ద్వితీయ స్థానలు గెలుపొందగా, పాయకరావుపేట తృతీయ స్థానంలో నిలబడింది. కబడ్డీలో చోడవరం అనకాపల్లి జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు పొందగా, పాయకరావుపేట తృతీయ స్థానంలో నిలచింది. బాడ్మింటన్‌లో చోడవరం, అనకాపల్లి మండలాల జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు పొందగా, పెందుర్తి తృతీయ స్థానం సాధించించది. అలాగే మహిళల విభాగంలో క్రికెట్‌లో పెందుర్తి, చోడవరం జట్లు ప్రథమ



ద్వితీయ స్థానలు కైవసం చేసుకోగా అనకాపల్లి తృతీయ స్థానంలో నిలచిందన్నారు. వాలీబాల్‌లో పాయకరావుపేట, ఎలమంచిలి జట్లు ప్రథమ ద్వితీయ స్థానలు కైవసం చేసుకోగా అనకాపల్లి తృతీయ స్థానంలో నిలిచింది. ఖోఖోలో చోడవరం, అనకాపల్లి, జట్లు ప్రథమ ద్వితీయ స్థానలు గెలుపొందగా చేసుకోగా పాయకరావుపేట తృతీయ స్థానంలో, బాడ్మింటన్‌లో చోడవరం, నర్సీపట్నం, మండలాల జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలు పొందగా చేసుకోగా వి.మాడుగుల తృతీయ స్థానం సాధించించదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఫ్ బోర్డు మెంబర్ శ్రీనివాసరావు, పవర్ లిఫ్టర్ కుసుమ, అనకాప్ల ఎంపిడివో, డిప్యూటీ తాశిల్దార్ డిఎస్.డి.వో వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐకు శుభాకాంక్షలు తెలిపిన మత్స్యకార నాయకులు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా నూతనంగా నియామకమైన ఏ విజయ్ కుమార్‌ను ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్య ఆధ్వర్యంలో మత్స్యకార జేఏసీ సంఘ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. విజయ కుమార్ వారి సర్కిల్ పరిధిలో ఉన్న పలు మత్స్యకార సమస్యలపైన చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షులు అర్జిల్లి శ్రీను, అనకాపల్లి జిల్లా రాజకీయ వ్యవహారాల కార్యదర్శి గరికిన నూకరాజు, అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు పెదకాపు తాతారావు, నక్కపల్లి మండల అధ్యక్షులు పిక్కి నూకనాథం, నక్కపల్లి మండల యూత్ కార్యదర్శి గరికన జగదీష్, తదితర మత్స్యకారులు, జేఏసీ సంఘ నేతలు పాల్గొన్నారు.

## గవరపాలెంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గవరపాలెంలోని గౌరీ సంఘం ప్రాంతాలలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు అనకాపల్లి నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ల్యాండ్, సాండ్, కల్తీ మద్యం మాఫియాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు. గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం, రాష్ట్రానికి పట్టిన వైకాపా జబ్బుకు టీడీపీ- జనసేన పొత్తే వ్యాక్సిన్ అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే పెంచిన కరెంట్, గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గిస్తాం అని తెలిపారు.

చంద్రబాబు నాయుడు పాలన కోసం రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు అని పీలా అన్నారు. రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, పాత వార్డు ఇంచార్జీ డి.వి.వి.అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటి - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు చేసి పథకాలను ప్రజలకు, మహిళలుకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బిఎస్ఎంకె జోగీ నాయుడు, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్, పాలిమేర నాయుడు, రామోజీ సురేశ్, వానపల్లి కోటేశ్వర రావు, సాలాపు నాయుడు, కాండ్రేగుల సురేష్, పెంటకోట శ్రీనివాసరావు, సరగడం శాంతారామ్, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో 42 మంది ఎంపిక



**విజయనగరం:** స్థానిక బిసి కాలనీ ప్రభుత్వ ఐటిఐలో జిల్లా ఉపాధి కార్యాలయం అధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన వ్యక్తమయ్యింది. మొత్తం 83 మంది నిరుద్యోగ యువతీయువకులు ఈ మేళాకు హాజరయ్యారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్-06,ఫైనాన్షియల్ కల్సల్టెంట్-50, ఇంటెల్ సర్వ్‌లో ఫీల్డ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్, ఆఫీసు వర్క్- 25 ఉద్యోగాల భర్తీ కోసం ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ప్రాధమిక పరీక్షల అనంతరం వీరిలో 42 మందిని తదుపరి పరీక్షలకు ఎంపిక చేశారు. ఈ మేళాను జిల్లా ఉపాధి అధికారి డి.అరుణ, ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ టివి గిరి, ఆయా కంపెనీల హెచ్‌ఆర్‌లు సాగర్, రామ్‌కుమార్, యంగ్ ప్రొఫెషన్ ఎం.యశ్వంత్ బాబు, జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## విశ్వకర్మ పథకం చేతి వృత్తుల వారికి వరం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వంచే అమలు చేయబడుతున్న ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం చేతివృత్తుల కళాకారులకు మంచి వరమని జిల్లా పరిశ్రమల అధికారి జిఎం శ్రీకాంత్ తెలిపారు. శనివారం వి.వి.రమణ రైతు భారతిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పూర్వకాలం నుంచి కొనసాగుతూ వస్తున్న కళా నైపుణ్యాలకు మరింత మెరుగులు దిద్ది వారి కుటుంబాలకు, తద్వారా భారతీయ సంస్కృతికి ప్రపంచ ప్రఖ్యాతి విశ్వకర్మ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. అంతే కాకుండా సాంప్రదాయ కళాకారులకు ఆర్థిక చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ ఉంటుందని ఐదు నుండి ఏడు రోజులపాటు 500 స్టైఫండ్ ఉంటుందన్నారు. డిజిటల్ సేవ కార్డుతో ఆన్లైన్‌లో నమోదు చేసుకోవచ్చని దానికి జిల్లా అమలు కమిటీ ఆమోదముద్ర వేస్తుందని చెప్పారు. ఎం.ఎస్.డి.ఈ., డిఎఫ్ఎస్, ఎంఓఎంఎస్ఎంఈ, బ్యాంకు తదితర అధికారులతో కూడిన కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని 18 గుర్తించబడిన సాంప్రదాయ వ్యాపారాలలో ఉన్న కళాకారులు, అర్హులందరూ వినియోగించవలసిందిగా అయన పిలుపునిచ్చారు. డిఎల్ డివో మంజులవాణి మాట్లాడుతూ ఈ పథకంలో ఎంత మందైనా రిజిస్టర్ కావచ్చని కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, టైలరింగ్, సాంప్రదాయక ఆట బొమ్మల రూపకర్తలు, తాపీ పనివారు, గంపలు తయారీ వారు, చర్మకారులు, క్షురకులు, మత్స్యకారులు, రజకులు, మొదలైన వృత్తుల వారు నమోదు చేయించుకోవచ్చు అన్నారు. అర్హత ఉన్నవారు ఎంతమందైనా లోను లభిస్తుందని వాలంటీర్లు మహిళా సంఘాల ద్వారా దరకాస్తు చేసుకో వచ్చున్నారు. జిల్లాలో నైపుణ్యతకు కొదవలేదని, వారికి ఆర్థికంగా సహాయపడేందుకే కేంద్ర ప్రభుత్వం ఇటువంటి పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. ఎమ్మెస్ఎంఈ కోఆర్డినేటర్ ఏడి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వకర్మ పథకం ఉద్దేశాలు విధి విధానాలను గూర్చి వివరించారు. భార్య భర్త అవివాహిత పిల్లలు సభ్యులు గల కుటుంబంలో ఒకరికి మాత్రమే పథకం వర్తిస్తుందన్నారు. కనీస వయసు 18 సం॥లు ఉండాలని, సాంప్రదాయక చేతివృత్తులలో

ఒకటైనా చేసుకునే వారై ఉండాలని రిజిస్ట్రేషన్ చేసే సమయానికి వృత్తిలో ఉండి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శచీదేవి, డిపిఓ శిరీష రాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చాముండేశ్వరరావు, ఏటి డబ్ల్యు ఓ నాగ శిరీష, డొమైన్ నిపుణులు నాగేశ్వరరావు, పరమేశ్వరరావు, విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు గంగారాం, పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి జేజిబాబు, సి ఎస్ సి హెడ్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం అందరూ బాధ్యతగా తీసుకోవాలని, ధర్మ పరిరక్షణ అందరి బాధ్యతని "సమరసతా సేవా ఫౌండేషన్" ఉత్తరాంధ్ర జోనల్ ధర్మప్రచారకులు ఆడారి గంగాధర్ అన్నారు. మండలంలో కొత్తపేట భావనాఋషి ఆలయంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో దేవాలయం కేంద్రంగా వారం వారం భజన, ఏకాదశి నగర సంకీర్తన, ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి, జరుగుతూ ఉండాలని, తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, కన్వీనర్లు సూరాడ నూకరాజు, చింతకాయల జగన్ కుమార్, వై.సత్యనారాయణ, సూరాడ వెంకన్న, మహిళా కన్వీనర్లు పూడి లక్ష్మి, సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకే సంక్షేమ పథకాలు



**విజయనగరం:** రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, వారి జీవన స్థితిగతులు పెంపుదలే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సమాజంలో, కుటుంబంలో మహిళల గౌరవాన్ని, వారి విలువను పెంచేందుకే ప్రతి సంక్షేమ పథకాన్ని వారి పేరుతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అందిస్తున్నారని చెప్పారు. గరివిడి మండలంలో శనివారం పర్యటించిన మంత్రి గరివిడి నుంచి గెడ్డపువలస మీదుగా దేవుని కనపాక వరకు రూ.3.60 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 5.70 కిలోమీటర్ల రోడ్డుకు, పెద్దగెడ్డపై రూ.5.20 కోట్లతో నిర్మించనున్న వంతెనకు గెడ్డపువలసలో శంకుస్థాపన చేశారు. పి.ఎం.జి.ఎస్.వై.-3 కింద రోడ్లు వంతెనలను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మించనున్నారు.

ఈ సందర్భంగా మంత్రి గెడ్డపువలసలో మాట్లాడుతూ రోడ్లు, వంతెన నిర్మాణాలకు టెండర్లు కూడా పూర్తయ్యాయని త్వరలో పనులు మొదలు పెడతామన్నారు. ఒక్క గెడ్డపువలసలోనే రూ.10.34 కోట్ల రూపాయలు వివిధ ప్రభుత్వ పథకాల కింద మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏనాడైనా యీ స్థాయిలో పథకాలు మంజూరయ్యాయా లేదా అనేది ఆలోచించాలన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్ని ఎన్నో వసతులతో తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా రూపొందించే కార్యక్రమాలు చేపట్టామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎస్.ఇ. బి.ఎస్.ఆర్.గుప్తా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## "తహసిల్దార్ దారుణ హత్య"



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లాలో మధురవాడకు చెందిన సానపల్లి రమణయ్య తన నివాసమైన చరణ్ కాసిల్ అపార్ట్మెంట్ వద్ద అర్ధరాత్రి దాడికి గురయ్యారు. చిన్నగదిలి రూరల్ తహసిల్దార్ సనపల రమణయ్యపై కొంత మంది దుండగులు రాడ్‌లతో దాడి చెయ్యగా అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మాజీ మంత్రివర్యులు భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం వంటి ప్రశాంతంగా ఉండే ప్రాంతంలో ఈ సంఘటన జరగడం చాలా దారుణమైన విషయం అని, పోలీసులు విచారణ జరుపుతున్నారని, దోషులను పట్టుకొని తగిన శిక్ష విధించాలని, ప్రభుత్వం తరుపున తాహసిల్దార్ కుటుంబాన్ని ఆదుకుంటానని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అరకు పార్లమెంట్ బీజేపీ కన్వీనర్‌గా బొమ్మిడి వీణా భారతి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అరకు పార్లమెంట్ బీజేపీ కన్వీనర్‌గా వీణా భారతిని ఎంపిక చేసినట్టు అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ పెనుమత్స పరుసరమ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన ఆయన విశాఖ సమాచారామ్‌తో మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారని అయన తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిడి వీణా భారతి ఎంపిక పట్ల బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమెల రాజు, కొయ్యూరు వీణా భారతిని ఘనంగా సన్మానించారు. భారతి కన్వీనర్‌గా భాద్యతలు చేపట్టిన సందర్భంగా ఆమె అరకు పార్లమెంట్‌కి బీజేపీ విజయానికి కృషి చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా మేధావులు, కన్వీనర్ కురుసా పార్వతమ్మ, కొయ్యూరు మండల అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన అందించాం



**విజయనగరం:** సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా గత నాలుగున్నరేళ్లుగా కార్యక్రమాలు అమలు చేశామని, తమ పనితనం బాగుందని, యీ ప్రభుత్వం తమకు మేలు చేసిందని భావిస్తేనే తమను ఆదరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మహిళల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి, వారి పిల్లలకు నాణ్యమైన చదువుల కోసం యీ నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గతంలో ఏ ప్రభుత్వమూ ఆలోచించని విధంగా కార్యక్రమాలు చేపట్టారని దీనిని గుర్తించాలన్నారు. గత ప్రభుత్వాలకు యీ ప్రభుత్వ పాలనకు గల తేడాను గుర్తించాలన్నారు. గరివిడిలో శనివారం వై.ఎస్.ఆర్.సంబరాలు నాలుగో విడత కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యీ సందర్భంగా మాట్లాడుతూ గరివిడి మండలంలో ప్రతి గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇప్పటికే పలు గ్రామాలకు రోడ్లు వేశామని, మిగిలిన గ్రామాలకు కూడా రోడ్లు వేస్తామన్నారు. మన రాష్ట్రంలోని పేద విద్యార్థులు కూడా గ్లోబల్ సిటిజన్లుగా రూపొందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వారికి ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను అందించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ట్యాబ్‌లు, పాఠశాలకు వెళ్లేందుకు అవసరమైన కిట్లు, పాఠశాలలో మంచి నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించడంతోపాటు గ్రామాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేయడం ద్వారా ప్రజల ఆరోగ్య సంరక్షణ పట్ల యీ ప్రభుత్వానికి గల చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు.

ఈ సందర్భంగా మండలంలోని మహిళా స్వయంశక్తి సంఘాల్లోని 13,086 మహిళలకు నాలుగో విడత వై.ఎస్.ఆర్.ఆసరా మొత్తానికి సంబంధించిన రూ.7.92 కోట్ల చెక్కును మంత్రి స్వయంశక్తి మహిళలకు అందజేశారు.

జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా దళారులు, మధ్యవర్తులకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలు తమకు కష్టసుఖాల్లో ఆదుకుంటూ అందుబాటులో వున్న నేతలెవరో గుర్తించాలని చెప్పారు.

ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను ఇచ్చిన మాటప్రకారం సంక్షేమ పథకాలన్నింటినీ అందించిన ముఖ్యమంత్రి జగన్‌ను మహిళలంతా గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. మహిళలు అన్నింటా ముందుండాలని, వారికి కుటుంబంలో గౌరవం పెరగా లనే ఉద్దేశ్యంతోనే ప్రతి పథకాన్ని వారి పేరుతోనే అందించారని గుర్తుచేశారు. విజయనగరం జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలనే ఉద్దేశ్యంతోనే మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు అనేక అభివృద్ధి పనులను మంజూరు చేయిస్తున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణచక్రవర్తి మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మండలంలోని మహిళా సంఘాలు తయారు చేస్తున్న వస్తువుల ప్రదర్శనను మంత్రి బొత్స పరిశీలించారు.

# రాష్ట్ర యువత సామర్థ్యాలపై మాకు అపార నమ్మకం ఉంది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర యువత సామర్థ్యాలపై తమకు అపారమైన నమ్మకం ఉందని రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి అన్నారు. శనివారం బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ డైలాగ్' సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర యువతకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ఉన్నత విద్యరంగాన్ని నిర్దిష్ట లక్ష్యాలతో నడిపిస్తున్న విధానం వివరించారు. దని ఫలితంగా నేడు 12 లక్షల మంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని అందిస్తున్నామన్నారు. గతంలో 7 వేల రూపాయలు ఉన్న స్కాలర్‌షిప్‌ని రూ 20 వేలకు పెంచామన్నారు. 2018లో ఇంజనీరిగ్‌లో 85 వేల మంది చేరారని, నేడు 1.25 లక్షల మంది ఇంజనీరింగ్‌లో చేరుతున్నారన్నారు. పేద ప్రతిభావంతులైన వారికి విద్యలో అవరోధాలు, ఆటంకాలు రాకుండా చూడటానికి పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పించడం, ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో సైతం కన్వీనర్ కోటా అమలు చేయడం జరిగిందన్నారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో జాతీయ సగటును ఏపీ అధిగమించి ముందకు సాగుతోందన్నారు. ఉన్నత విద్యలో ప్రవేశించే బాలికల శాతం గత మూడు సంవత్సరాల కాలంలో అభివృద్ధి చెందిన విధానం గణాంకాలతో సహా చూపారు. ఇంటర్ పాసయిన వారిలో నేడు అత్యధిక శాతం మంది ఉన్నత విద్యకు వస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే యువతను ఉన్నత విద్య పూర్తిచేసే దిశగా నడిపిస్తున్నాయన్నారు. ఫిమేల్ వర్క్‌ఫోర్స్‌లో ఏపీ దేశంలో 2వ స్థానంలో, ఫ్యూచర్ స్కిల్స్‌లో ఏపీ నెంబర్ 1, న్యూమరికల్ స్కిల్స్‌లో ఏపీ నెం 2 స్థానంలో నిలచిందన్నారు. మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్ 1.20 లక్షల మంది, ఇతర సర్టిఫికేషన్‌లు 1.19 లక్షల మంది పూర్తిచేసారన్నారు.

ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరామ మూర్తి మాట్లాడుతూ సామాజిక బధ్రత కల్పించే విధంగా నగదు నేరుగా లబ్దిదారులకు అందించడం జరుగుతోందన్నారు. కోవిడ్ సమయంలో ఆకలి చావులు రాష్ట్రలో లేకపోవడానికి ఇదే కారణమన్నారు.రాష్ట్రం మోడల్ స్టేట్‌గా నిలుస్తోందన్నారు. రాష్ట్ర యువతను నాణ్యమైన మానవ వనరులుగా నిలిపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అవకాశాలు అందరికీ సమానమేనని, మానవత్వ ఆలోచనలతో, సమాజంతో అనుసందానం చేస్తూ నేటి తరం యువతకు టెక్నాలజీ అడ్వాంటేజ్‌ని అందిపుచ్చుకునే దిశగా ముఖ్యమంత్రి తీర్చిదిద్దుతున్న విధానం వివరించారు.

కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, డీన్‌లు ఎన్.కిషోర్ బాబు, సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం:** ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టేందుకు అనువైన కౌంటింగ్ కేంద్రాలు, ఇవిఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఇతర అధికారులు శనివారం పలు ప్రభుత్వ, ప్రయివేటు భవనాలను పరిశీలించారు. దీనిలో భాగంగా స్థానిక పోలీసు శిక్షణా కళాశాల, డెంకాడ మండలంలోని లెండి కళాశాల, నెల్లిమర్ల మండలంలోని సెంచూరియన్ యూనివర్సిటీలను సందర్శించారు. ఆయా కేంద్రాల్లోని భవనాలు, వసతులు, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను పరిశీలించడంతోపాటు, రహదారి సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. స్ట్రాంగురూములు, వాటికి సమీపంలోనే లెక్కింపు చేపట్టేందుకు అనువుగా ఉన్న భవనాలను గుర్తించాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల పరిశీలకులు, ఇతర అధికారులు వేచి ఉండేందుకు తగిన గదులను కూడా ముందే గుర్తించాలని సూచించారు. ఆయా సంస్థల ఉన్నతాధికారులు, యాజమాన్య ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు స్వాగతం పలికి, తమ సంస్థల్లోని సదుపాయాలను వివరించారు.

ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్.డి.అనిత, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ, తాశిల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ భారతి స్టేడియం ను ఆధునీకరించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ జోన్ 3 నందు స్వర్ణ భారతి స్టేడియంను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆధునికరించి స్పోర్ట్స్ ఎరీనా గా అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ ముందుగా స్టేడియం ను సందర్శించి జరుగుచున్న పనులను పరిశీలించారు. అక్కడ ఉన్న టెన్నిస్ కోర్టును పూర్తిగా అధునికరించి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. మహా విశాఖ నగరంలో రానున్న రోజుల్లో జరుగబోవు అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలకు అనుగుణంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అన్ని సదుపాయాలతో స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంను అధునీకరించి అభివృద్ధి పరచాలని పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్ ను కమిషనర్ ఆదేశించారు. స్టేడియం నందు పచ్చదనం, వీక్షకుల గ్యాలరీ, లైటింగ్ , ఫ్లోరింగ్, ఏసీ, టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలతో అందంగా తీర్చిదిద్ది త్వరితగతిన అన్ని పనులను పూర్తి చేసి స్టేడియం ను వినియోగం లోనికి తీసుకురావాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎసిపి రఘునాథ్, స్పోర్ట్స్ డైరెక్టర్ హనుమంతరావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్, అసిస్టెంట్ స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చురుకుగా శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం పునర్నిర్మానం పరులు చురుకుగా సాగుతున్నాయి. పూర్తిగా రాతితో ఆలయ నిర్మాణం జరుగుతోంది. ఇప్పటికే ఆలయానికి రాతితో చెక్కిన స్తంభాలు చేరుకున్నాయి. ప్రస్తుతం అమ్మవారి గర్భాలయం నిర్మాణం పనులు సాగుతున్నాయి. భారీ క్రేన్ సహకారంతో ఆలయ నిర్మాణం జరుగుతుంది నూకాంబిక అమ్మవారి దేవస్థానం లో పది కోట్ల రూపాయిలతో పునర్నిమితమౌతున్న అమ్మవారి ఆలయం తో పాటు రోడ్డు ని ఆనుకొని వున్న దక్షిణ రాజగోపురం ని సుమారు 1కోటి 71 లక్షల రూపాయలతో విశాలమైన రాతి రాజగోపురం గా నిర్మించడానికి నిత్యం వున్న భక్తుల రద్ది ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు నుంచి గుడి కి వున్న క్యూ కాంప్లెక్స్ మండపం ను 1కోటి 60 లక్షల రూపాయిలతో మరింత విశాలంగా నిర్మించడానికి సి.జి.ఎఫ్ నిధుల నుంచి 3 కోట్ల 31 లక్షల గ్రాంట్ మంజూరు అయ్యేలా సిఫార్సు చేయాల్సిందిగా చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈఓ బండారు ప్రసాద్, మరియు ధర్మకర్తల మండలి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి చేసిన అభ్యర్ధన మేరకు ఆయన తక్షణమే స్పందించి రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కు, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ కి నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరుతూ సిఫార్సు చేశారు . ఆలయ నిర్మాణ పనులను దేవస్థానం కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈవో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు.



శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
పరమ గురువుల దివ్యాశీస్సులతో
కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్సానీ దాదాజీ
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ ఇ.కె.గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు
శ్రీరామ షడక్షరపూర్వక హనుద్వైభవ మహాయాగం
మరియు
హనుమద్వైభవ ప్రవచనములు
సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి
"బ్రహ్మ శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారిచే
ఎబిసి పార్క్ (శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన), సెక్టార్ -6, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్టణం నందు
తేది: 8-2-24 నుండి 14-2-24 వరకు
ప్రతిరోజు సాయంత్రం గం॥6.30 నుండి గం॥8.30 వరకు
"హనుమద్వైభవ ప్రవచనములు" (హనుమాన్ చాలీసా వ్యాఖ్యానంతో) నిర్వహించబడును
ప్రతి రోజు సాయంకాలం గం॥5.30 నుండి 6.15 వరకు "సాంస్కృతిక కార్యక్రమములు" జరుగును
సాంస్కృతిక కార్యక్రమములు
8-2-24 శ్రీమతి రత్నమాల బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
9-2-24 శ్రీమతి మానం లక్ష్మి బృందంచే "కోలాటం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమద్కీర్తనలు)
10-2-24 శ్రీమతి కొడుకుల కృష్ణవేణి బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
11-2-24 శ్రీ ఆకొండి వేంకటరావు బృందంచే "భక్తి సంగీతము"
12-2-24 శ్రీమతి కల్పన (మద్రాస్) చే "కూచిపూడి నృత్యం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమద్కీర్తనలు)
13-2-24 శ్రీ దుర్గారావు చే
(శ్రీ ఎం.ఎస్ రామారావు విరచిత "సుందరకాండ") "భక్తి సంగీతము"
14-2-24 శ్రీ చైతన్య బ్రదర్స్ బృందంచే భక్తరామదాసు కీర్తనలు "భక్తి సంగీతము"
గమనిక : ప్రతి రోజు
ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు
విశేష పూజా కార్యక్రమములు నిర్వహింపబడును.
కార్యక్రమ వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, ఎం.వి.పి.కోలనీ, విశాఖపట్టణం.
వివరాలకు : శ్రీమతి అరుణ గాయత్రి
సెల్ : 9160885953
ఇట్లు
శ్రీ డి.శ్రీనివాస్
శ్రీ వి.వి.ఆదినారాయణ మూర్తి
ఆహ్వాన సంఘం

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676